RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 277 పేజీలు : 8 వెల: రూ : 2 ఆదివారం, 25 - ఫిబ్రవరి 2024

# న్యూయార్క్ నగరంలా మెరిసిపోనున్న భాగ్యనగరం..



## సీఎం రేవంత్ కీలక ఆదేశాలు..

వాస్తవ తెలంగాణ న్యూస్ : జీహెచ్ఎంసీ, మున్సిపల్‌శాఖ పై సీఎం రేవంత్ సమీక్ష చేశారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో జరిగిన పలు అవకతవకలపై ఆగ్రహం వ్యక్తంచేశారు సీఎం. వెంటనే చర్యలు తీసుకోవాలంటూ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో విలువైన ప్రభుత్వ ఆస్తుల జాబితాను ప్రభుత్వానికి అప్పజెప్పాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లో ఏవైనా ప్రారంభోత్సవాలు ఉంటే వారం రోజుల్లో పెట్టుకోవాలని సూచన చేశారు. మెట్రో కొత్త మార్గాలకు త్వరలో శంకుస్థాపనకు రెడీ చేయాలంటూ అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్. హెచ్ఎండీఏ కార్యాలయంలో వాటర్ వర్క్స్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, జీహెచ్ఎంసీపై నాలుగు గంటలపాటు సుదీర్ఘ సమీక్ష చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉన్నతాధికారులు దాన కిషోర్, ఆమ్రపాలి తదితరులు పాల్గొన్నారు.జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో బిల్డింగ్ పర్మిషన్స్ ఫైల్స్ క్లియర్‌గా ఉండాలని ఆదేశించారు సీఎం రేవంత్. చాలా బిల్డింగ్స్‌కి ఆన్‌లైన్ లేకుండా ఇష్టనుసారంగా పర్మిషన్లు ఇచ్చారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులకు సంబంధించిన ఫైల్స్ కనిపించకపోవడమేంటని ప్రశ్నించారు. 15 రోజుల్లో హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీలో విజిలెన్స్ దాడులు జరుగుతాయి. ఇష్టానుసారంగా వ్యవహరించిన అధికారులు ఇంటికిపోతారని వార్నింగ్ ఇచ్చారు సీఎం. ఇక హెచ్ఎండీఏ వెబ్‌సైట్ నుంచి చెరువుల ఆన్‌లైన్ డేటా ఎందుకు డిలీట్ అవుతోందని ప్రశ్నించారు. 3,500 చెరువుల డేటా ఆన్‌లైన్‌లో ఉండాల్సిందేనన్నారు. చెరువులు ఆక్రమణకు గురికాకుండా వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కమీషనర్ లేని మున్సిపాలిటీల్లో గ్రూప్ 1అధికారులను నియమించాలని ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి.మున్సిపాలిటీల్లో పని చేసే మున్సిపల్ వర్కర్లకు ప్రమాద బీమా కల్పించడంపై అధ్యయనం చేయాలని ఆదేశాలు చేశారు. జీహెచ్ఎంసీలో వయస్సు పైబడిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలని సూచించారు. కాలనీల్లో పర్యటించని జోనల్ కమిషనర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కుర్చీల్లో కూర్చొనే పోస్టులు కావాలంటే ఇస్తాం.. లేదంటే ఇంటికి వెళ్లిపోవచ్చని జోనల్ కమిషనర్లకు సీఎం హెచ్చరించారు. హైదరాబాద్‌లో ప్రైవేట్ సెక్టార్‌లో మల్టీ లెవల్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. హైదరాబాద్‌లో న్యూయార్క్ టైమ్ స్క్వేర్ తరహాలో వీడియో ప్రకటనల బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. మల్టీ యుటిలిటీ టవర్స్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. వీధి దీపాలు మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే హైదరాబాద్ నగరానికి మంచి నీటి కొరత లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. స్థానిక చెరువులను స్టోరేజీ ట్యాంకులుగా ఉపయోగించుకోవాలని సూచించారు. వచ్చే 50 ఏళ్లు తాగు నీటి అవసరాల కోసం ప్రణాళికలు రచించాలని అధికారులకు సూచించారు.

## జాహ్నవి కందుల మృతి కేసుపై రివ్యూ కోరిన భారత్



అమెరికాలో తెలుగు విద్యార్థిని జాహ్నవి కందుల ను తన వాహనంతో ఢీకొట్టి చంపిన అమెరికన్ పోలీస్‌పై సరైన ఆధారాలు లేవంటూ అమెరికా కోర్టు విడుదల చేయడంపై భారత్ స్పందించింది. ఈ మేరకు అమెరికా కోర్టు తీర్పు పై భారత రాయబార కార్యాలయం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ మేరకు సీటెల్ సిటీ అటార్నీ తీర్పుపై రివ్యూ కోరింది.సీటెల్ పోలీసు అధికారిపై నేరారోపణలను ఎత్తివేసిన అమెరికా కోర్టు తీర్పును సమీక్షించాలని భారత్ కోరింది. జాహ్నవి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నట్లు తెలిపింది. దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నట్లు పేర్కొంది. కేసు పురోగతిపై సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించింది. కౌంటీ అటార్నీ రివ్యూ తర్వాత అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపింది. ఈమేరకు రాయబార కార్యాలయం తాజాగా ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది.



# మేడారం మహాజాతర సరికొత్త రికార్డ్..



## జనం నుండి వనంలోకి సమ్మక్క

వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణలో మేడారం మహాజాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివాసి ఆచార సాంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహిస్తున్న పూజారులు. గద్దెల వద్ద పూజలు నిర్వహించిన అనంతరం వన ప్రవేశం చేశారు. చిలుకలగుట్టకు సమ్మక్క, కన్నేపల్లికి సారలమ్మ ను సాగనంపనున్నారు. దీంతో వనప్రవేశంకు మూడంచెల రోప్ పార్టీతో పోలీసులు భద్రతా ఏర్పాటు చేశారు పోలీసుల అధికారులు. డోలి వాయిద్యాలు, ఆదివాసి ఆచార సాంప్రదాయాలతో వన ప్రవేశం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. దీంతో మేడారం జాతర చరిత్రలో సరికొత్త రికార్డ్ నెలకొంది. జాతరకు ముందు నెల రోజుల వ్యవధిలో 55 లక్షల మంది దర్శించుకున్నట్లు తెలిపారు అధికారులు.నాలుగు రోజుల జాతరలో 1కోటి 30 లక్షల మంది భక్తులు సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకున్నారని అధికారికంగా ప్రకటించింది ప్రభుత్వం. శని, ఆదివారాలు కలిపి మరో 10 లక్షల మంది దర్శించుకుంటారని భావిస్తోంది అధికార యంత్రాంగం.జాతర సక్సెస్ కు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు జిల్లా మంత్రి సీతక్క. నాలుగు రోజుల జాతరలో సమ్మక్క సారక్క దేవతలకు పలువురు ప్రముఖులు మొక్కులు తీర్చుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ తమిలి సై సౌందర్ రాజన్, స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, అర్జున్ ముండాతో పాటు రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, విప్ రాంచంద్రనాయక్ అమ్మవారిని దర్శించుకున్నారు. కేవలం తెలంగాణ నుంచే కాకుండా..ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వనదేవతలను దర్శించుకున్నారు. జాతరలో దోపిడీ దొంగలను పసిగట్టేందుకు ఏర్పాటు చేసిన బారి కమాండ్ కంట్రోల్ రూమ్ సత్ఫలితాలనిచ్చింది. ఉచిత బస్సు ప్రయాణం ప్రభావంతో ఈసారి భక్తులు సంఖ్య భారీగా పెరిగింది. 6 వేల బస్సులు నడిపినట్లు ఆర్టీసీ అధికారికంగా పేర్కొంది.జాతరలో తప్పిపోయిన 1280 మందిని బంధువుల చెంతకు చేర్చినట్లు అధికారులు తెలిపారు.

# 'రాజకీయాలకు డబ్బే ప్రధానం అయిపోయింది'..



## తొలిజాబితాపై అసంతృప్తిలో టీడీపీ నేత..

వాస్తవ తెలంగాణ న్యూస్ :ఏపీలో తెలుగుదేశం, జనసేన కూటమి పోటీ చేయబోయే స్థానాలు, అభ్యర్థుల మొదటి జాబితా విడుదల చేసింది. దీనిపై ఇరుపార్టీల నేతలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. అవనిగడ్డ అభ్యర్థి పేరును ప్రకటించనందుకు అక్కడి టీడీపీ ఇంచార్జి మండలి బుద్ధ ప్రసాద్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా తన భావనను వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన కూటమి పోటీ చేయబోయే స్థానాలు, అభ్యర్థుల వివరాలతో మొదటి జాబితా విడుదల చేసింది. మొదటి జాబితాలో మొత్తం 118 సీట్లను ప్రకటించారు చంద్రబాబు. అందులో టీడీపీ నుంచి 94 మంది అభ్యర్థులను ప్రకటించగా.. జనసేన 24 అసెంబ్లీ స్థానాల్లో, మూడు పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. ఇదే ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్గా మారింది.అవనిగడ్డ సీటును ప్రకటించకుండా పెండింగ్లో పెట్టింది టీడీపీ. దీంతో అక్కడి టీడీపీ ఇంచార్జి మండలి బుద్ధ ప్రసాద్ తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక ట్వీట్ చేశారు. తనకు టిక్కెట్ ప్రకటించకపోవడం పట్ల ఆనందంగా ఉన్నానంటూ వ్యంగ్యంగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. పంజరంలో నుంచి బయటకు వచ్చిన పక్షిలా ఉన్నానన్నారు బుద్ధ ప్రసాద్. ప్రస్తుతం రాజకీయాలకు డబ్బే ప్రధానం అయిపోయిందని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో పదవులను అడ్డుపెట్టుకుని ఎప్పుడూ దోచుకోలేదని ఈ సందర్భంగా వివరణ ఇచ్చారు. తన ప్రస్తుత పరిస్థితిని కార్యకర్తలు, ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఇదిలా ఉంటే అవనిగడ్డ సీటు జనసేనకు కేటాయించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.దీంతో తొలి జాబితాలో తన పేరు లేకపోవడంపై తనలోని అసంతృప్తిని ఇలా వెళ్లగక్కారు బుద్ధ ప్రసాద్. 'నా ఆలోచనలు, నేను నమ్మిన సిద్ధాంతాలు మీకు తెలుసు. పదవులకోసం పుట్టలేదు. పదవులు లభించినప్పుడు ప్రజలకు మేలు చేయడానికి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నించాను తప్ప ఆ పదవులను అడ్డుపెట్టుకుని దోచుకోలేదు, దాచుకోలేదు.రాజకీయాలు మన కళ్లముందే మారిపోయాయి. డబ్బు రాజకీయాలకు ప్రధానమై పోయింది. ఓటరుని కొనుగోలు వస్తువుగా రాజకీయపక్షాలు భావిస్తున్న తరుణంలో ధనవంతులకోసం అన్వేషిస్తున్న తరుణంలో నాబోటి వాడు ఎన్నికల్లో నిలబడాలని భావించడం కూడా సమంజసం కాదు. పరిస్థితులను కార్యకర్తలు, ప్రజలు అర్థం చేసుకోండి. దయచేసి వేరేవిధంగా ఆలోచించవద్దు.' అంటూ ఎక్స్ వేదికగా

# హైలైట్స్

## ధరణిపై సీఎం రేవంత్ రివ్యూ.. ఉన్నతాధికారులకు కీలక ఆదేశాలు



వాస్తవ తెలంగాణ న్యూస్ : ధరణి పోర్టల్ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారంలోనే అన్ని మండల తహసీల్దార్ ఆఫీసుల్లో వీటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని చెప్పారు. ధరణి కమిటీ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన విధి విధానాలను రూపొందించాలని రెవిన్యూ శాఖను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ధరణిలో 2.45 లక్షల పెండింగ్ కేసులున్నాయి. మొదటి విడతగా వీటిని వెంటనే పరిష్కరించేందుకు ఏమేం మార్గాలున్నాయని ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే వీటిని పరిష్కరించేందుకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని, మార్చి మొదటి వారంలోనే అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులకు సూచించారు.శనివారం సచివాలయంలో ధరణి కమిటీతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు ఎం. కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ రేమండ్ పీటర్, అడ్వకేట్ సునీల్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ బి.మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శేషాద్రి, సీసీఎల్ఏ అధికారి లచ్చిరెడ్డి, ఉన్నతాధికారులు సమావేశంలో ఉన్నారు. 2020లో అమల్లోకి వచ్చిన ఆర్వో ఆర్ చట్టంలోనే లోపాలున్నాయని ధరణి కమిటీ ముఖ్యమంత్రికి నివేదించింది. అప్పుడు కేవలం మూడు నెలల్లో హడావుడిగా చేపట్టిన భూ సమగ్ర సర్వేతోనే కొత్త చిక్కులు వచ్చాయని చెప్పారు. ఆ రికార్డులనే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకోవటంతో భూముల సమస్యలు, భూముల రికార్డుల వివాదాలు ఎక్కువయ్యాయని అన్నారు. దీంతో లక్షలాది సమస్యలు ఉత్పన్నమయ్యాయని, కనీసం పేర్లలో చిన్న అక్షర దోషాలున్నా సరిదిద్దుకునేందుకు జిల్లా కలెక్టర్ దాకా వెళ్లాల్సి వస్తుందని వివరించారు. దాదాపు 35 మాడ్యుల్స్ ద్వారా ధరణి డేటాలో ఉన్న తప్పులను సవరించుకునేందుకు రెవిన్యూ శాఖ అవకాశం ఇచ్చిందని, కానీ ఏ మాడ్యుల్లో దేనికి దరఖాస్తు చేసుకోవాలనే అవగాహన లేకపోవటంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని కమిటీ సీఎం దృష్టికి తీసుకెళ్లింది.

## మారుతున్న వాతావరణంతో ఇన్ఫ్లుయెంజా ముప్పు..!



### అడ్వైజరీ జారీ చేసిన ఆరోగ్యశాఖ..!

వాస్తవ తెలంగాణ న్యూస్ : ప్రస్తుతం వాతావరణం వేగంగా మారుతున్నది. పగటిపూట అధిక ఉష్ణోగ్రతలు, ఉదయం, సాయంత్రాల్లో చలిగా ఉంటున్నది. వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. ఈ క్రమంలో సీజనల్ ఫ్లూ సమస్య ఎక్కువగా కనిపిస్తుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని.. ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ సూచించింది. సీజనల్ ఫ్లూ ఇన్ఫ్లుయెంజా వైరస్‌తో కలిగే శ్వాసకోశ ఇన్ఫెక్షన్. ఇది ప్రపంచంలోని అన్నిప్రాంతాల్లోనూ సాధారణమే. చికిత్స లేకుండానే చాలామంది కోరుకుంటున్నారు. ఇన్ఫ్లుఎంజా ఇన్‌ఫెక్షన్ దగ్గు, తుమ్ముల ద్వారా సులభంగా వ్యాపిస్తుంది.ఇన్ఫెక్షన్‌ను నియంత్రించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమంత్రి ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచించింది. ఫ్లూ లక్షణాలు కనిపిస్తే ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందకుండా, కుటుంబంలో ఇతరులను దాని బారినపడకుండా సురక్షితంగా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఇన్ఫ్లుయెంజాతో జ్వరం, చలి, దగ్గు, గొంతునొప్పి, ముక్కుకారటం, కండరాలు, ఒంటినొప్పులు, అలసట ఉంటాయి. మరికొందరిలో వాంతులు, విరేచనాలు ఉండే అవకాశం ఉంటుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. పెద్దల్లో కంటే పిల్లల్లో సాధారణంగా కనిపిస్తుంది. అంటువ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించింది.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి





ఉప్పల్, ఫిబ్రవరి 24 ( వాస్తవ తెలంగాణ ) :వ్యవసాయ మార్కెటింగ్ హ్యాండ్లూమ్స్ , టెక్స్ టైల్స్ శాఖ మంత్రి, మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ తుమ్మల నాగేశ్వరరావు ను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మామ, ఉప్పల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల మాజీ ఇంచార్జి, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం రవికుమార్, బంది రాజశేఖర్ రెడ్డి,రోహిత్ రెడ్డి, ఫైసల్ ,టోనీ ,నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వర్షాకాలంలోపు నాలా పూడికతీత పనులు పూర్తి చేస్తాం : కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





చిలుకానగర్, ఫిబ్రవరి 24 ( వాస్తవ తెలంగాణ ):చిలుకా నగర్ డివిజన్ హైకోర్టు కాలనీ నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు రూ .12 లక్షల వ్యయంతో ఇరిగేషన్ నాలా పూడిక తీత పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శనివారం పర్యవేక్షించారు. ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి శాసనసభ సమావేశాలు , జిహెచ్ఎంసి సమావేశాల్లో నాలా పూడిక తీత పనుల ప్రస్తావనకు స్పందనగా జిహెచ్ఎంసి అధికారులు స్పందిస్తూ పూడికతీత పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ వచ్చే వర్షాకాలం లోపు పూడికతీత పనులు పూర్తి చేయాలని, అదేవిధంగా హైకోర్టు కాలనీ నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు నాలాలో ఎటువంటి వ్యర్థ పదార్థాలు లేకుండా వర్షపు నీరు సాఫీగా వెళ్లే విధంగా గార్బేజ్, డిస్మెంటల్, డిబరిస్ లాంటి వ్యర్థాలను తొలగించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ ఈ. రాజ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, శ్యామ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# విజయ సంకల్ప యాత్రలో పాల్గొన్న బిజెపి కేంద్రమంత్రి, నేతలకు ఘనస్వాగతం పలికిన బానోత్ రమేష్ నాయక్







హబ్సిగూడ, ఫిబ్రవరి 24 ( వాస్తవ తెలంగాణ ): మల్కాజిగిరి పార్లమెంట్ లో విజయ సంకల్ప యాత్ర బస్సు యాత్ర లో భాగంగా ఉప్పల్ నియోజకవర్గంలో బీజేపీ అసెంబ్లీ గిరిజన మోర్చా కన్వీనర్ బానోత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో హబ్సిగూడ డివిజన్ స్ట్రీట్ నెంబర్.8, గాంధీ గిరిజన కాలనీ వద్ద కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా, సీనియర్ నాయకులు మురళీధర్ రావు, ఆర్మూర్ ఎమ్మెల్యే పార్లమెంట్ ఇన్చార్జి పైడి రాకేష్ రెడ్డి, రాష్ట్ర ఉపాధక్ష్యులు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్ గౌడ్, తదితర నాయకులకు భారీగా స్వాగతం పలికి, గజ మాలతో సత్కరించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. అనంతరం స్ట్రీట్ నెంబర్ -8 లోని కెప్టెన్ వీర రాజిరెడ్డి విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలతో నివాళి అర్పించారు. అనంతరం భారీ ర్యాలీలో నాయకులు,కార్యకర్తలతో కలిసి యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కక్కిరేణి చేతనా హరీష్, మాజీ కౌన్సిలర్ తిండేరు హనుమంత్ రావ్, బీజేపీ రాష్ట్ర నాయకులు రఘుపతి గౌడ్, రవీందర్ రెడ్డి,వెంకన్న, కార్యదర్శి చితకింది ప్రవీణ్, రాగి లతా రెడ్డి, సాధినేని గీతా, బి.దినేష్ నాయక్, శ్రీధర్,భాను, విక్రాంత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రన్ ఫర్ జీసస్ యేసుక్రీస్తు సువార్త ర్యాలీ







## మార్చి 30న

సికింద్రాబాద్, ఫిబ్రవరి 24 ( వాస్తవ తెలంగాణ ):జంటనగరాలతో పాటు తెలంగాణ , ఎపి అన్ని జిల్లాలలో రాబోయే ఈస్టర్ పండగ ముందురోజు ప్రతిష్టాత్మకంగా ప్రతియేడు నిర్వహించే రన్ ఫర్ జీసస్ యేసుక్రీస్తు సువార్త ర్యాలీ సన్నాహక సమావేశం శనివారం సికింద్రాబాద్, ఈడెన్ స్క్వేర్ బిల్డింగ్ , ఆరాధన టివి అసెంబ్లీ హాలులో క్రిస్టియన్ సోషల్ ఫోరమ్ ఫౌండర్ బ్రదర్ పాల్ దేవప్రియం పుల్లా ఆధ్వర్యంలో జరిగింది.దశాబ్ద కాలం నుండి ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటుగా దేశంలో పలు ప్రాంతాలలో గుడ్ ఫ్రైడే రోజు కల్వరి సిలువలో ప్రాణత్యాగం చేసిన యేసు క్రీస్తు ప్రభువు, మూడవరోజు మరణాన్ని జయించి పునరుత్థానం చెందిన ఈస్టర్ రోజును ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు సంబరాలు జరుపుకుంటారు. అదే ఈస్టర్ శుభసందేశాన్ని నగరంలో ఒక ర్యాలీగా జరిపి కులమతాలకు అతీతంగా ప్రజలందరికీ తెలియజేసే ఈ రన్ ఫర్ జీసస్ భారీ ర్యాలీ అనంతరము ఎల్ బి స్టేడియం జరిగే ప్రార్థన సభకు అన్ని క్రైస్తవ డినామినేషన్స్ మత పెద్దలు, బిషప్ లు, పాస్టర్లతో పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, పలు పార్టీల ప్రముఖులు పాల్గొంటారు. ఈ సంవత్సరము మార్చి 30,2024 కూడా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తోపాటు పలువురిని ఆహ్వానించనున్నామని పాల్ దేవప్రియం తెలిపారు. క్రైస్తవులు ఐక్యతకు నిదర్శనంగా మార్చి 30 న జరుగనున్న రన్ ఫర్ జీసస్ ప్రోగ్రాం లో అన్ని మేన్ లైన్ డినామినేషన్ ,ఇండిపెండెంట్ చర్చిల క్రైస్తవ విశ్వాసులు యువకులు, మహిళలు, ఉద్యోగులు, పాస్టర్లు, బిషప్ లు , ఫెలోషిప్ నాయకులూ అధిక సంఖ్యలో పాల్గొని ప్రభువు దీవెనలు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ పరిధిలోని పలు ప్రాంతాల రన్ ఫర్ జీసస్ కో ఆర్డినేటర్లు ,క్రిస్టియన్ ఎం జీవో నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ ఎడ్వార్డ్ సామ్యూల్ ,ఫెడరేషన్ ఆఫ్ చర్చెస్ ఫాదర్ అంతయ్య, పాస్టర్లు, సీనియర్ మెన్నో జోయల్, గోడి శేఖర్ , గొనె ఫిలిప్, విరాజి ఇశ్రాయెల్ , అనిల్ జాబేజ్ కొండూరి, జాన్ పాల్ ఆరాధన మేనేజర్ , జాన్ సన్, డేవిడ్ నరిఫ్లక్ , సురేష్ పాకులపాటి, సన్నీ , శ్యాం ,బ్రెయిన్డ్ , రమేష్ , ప్రసన్న బోల్డ్, సుదీర్ చాట్ల, బిషప్ భాస్కర్, జెరూషలేము మత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి భారీగా నిధులు: పరమేశ్వర్ రెడ్డి





**-నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**-ఈసీఐఎల్ లో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం**

**ఉప్పల్ , ఫిబ్రవరి 24 ( వాస్తవ తెలంగాణ ):** ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ మందుల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.నియోజకవర్గం అభివృద్ధినే లక్ష్యంగా నిధులు కేటాయింపుతో పాటు పనులను చేపడుతున్నట్లుగా తెలిపారు. నియోజకవర్గంలోని జంక్షన్ల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈసీఎల్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ప్రభుత్వం వచ్చి రెండు నెలలు నిండక ముందే నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు దశల వారీగా వస్తున్నాయని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవలనే రూ. 10 కోట్ల నిధులను అభివృద్ధి పనుల కోసం కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు.ఇప్పుడు నియోజకవర్గంలో ఉన్న అన్ని జంక్షన్ల అభివృద్ధి కోసం కూడా నిధులను మంజూరు చేసినట్లుగా చెప్పారు.జంక్షన్ల అభివృద్ధి కోసం మళ్లీ నిధులు ఈసీఐఎల్ జంక్షన్ కు రూ. 1.05కోట్లు, రాధిక జంక్షన్ కు రూ. 90లక్షలు, ఎన్. ఎఫ్. సి చౌరస్తాకు రూ. 66లక్షలు, మల్లాపూర్ చౌరస్తాకు రూ. 1.13కోట్లు, నాచారం జంక్షన్ రూ. 55 లక్షలు చొప్పున నిధులు మంజూరు అయినట్టుగా చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్పు మొదలైందన్నారు. ఈ



సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా ,చెర్లపల్లి కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి ,బొంతు శ్రీదేవి ,మాజీ కార్పొరేటర్ ధన్పల్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవ రెడ్డి ,అంజి రెడ్డి ,సింగి రెడ్డి వెంకట్ రెడ్డి ,పెద్ది సీను ,కృష్ణ రెడ్డి ,పెద్ది నాగరాజ్ ,ప్రసాద్ ,అజీజ్ ,విట్టల్ ,శివ ,పూర్ణ ,రాకేష్ ,రమాకాంత్ ,శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ రావు నగర్ లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





కాప్రా, ఫిబ్రవరి 24 ( వాస్తవ తెలంగాణ ): ఏఎస్ రావు నగర్ డివిజన్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి , స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి సీసీ రోడ్ పనులను ప్రారంభించారు.ఏఎస్ రావు నగర్ హంజిబాబా కమ్యూనిట్టి హాల్ దగ్గర సీసీ రోడ్ పనులు, రూ.51 లక్షల వ్యయం, శ్రీనివాస్ నగర్ గ్రౌండ్ దగ్గర సీసీ రోడ్ పనులు, రూ.40లక్షల వ్యయం, అంజనా క్లాసిక్ ఒక వాలీ స్కూల్ దగ్గర సీసీ రోడ్ పనులు, రూ.64 లక్షల వ్యయం తో చేపట్టే అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు అభివృద్ధి పనులు జరుగుతున్నప్పుడు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులది, కాంట్రాక్టర్లదేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,డివిజన్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి , ముఖ్యనాయకులు, నాయకురాలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మిరెడ్డి వివాహా వేడుకల్లో ఎమ్మెల్యే మేకపాటి





ఆత్మకూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :నెల్లూరు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మాజీ శాసనసమండలి సభ్యులు, వైఎస్సార్సీపీ నాయకులు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి కుమారుడు బొమ్మిరెడ్డి గహన్ రెడ్డి, తేజస్వీల వివాహానికి ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరై నూతన వధువరూలను ఆశీర్వదించారు. శనివారం మహాబలిపురంలోని కట్టన్ సముద్ర బీచ్ రిసార్ట్ లో జరిగిన వివాహా రిసెప్షన్ వేడుకల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. బొమ్మిరెడ్డి కుటుంబసభ్యులకు శుభాభినందనలు తెలిపారు.

# జిల్లాలోని బీసీ సోదరులారా నేడు కర్నూలులో జరుగు జయహో బిసి మహాసభ ను జయప్రదం చేయండి.

**టిడిపి వాల్మీకి సాధికారత జిల్లా అధ్యక్షుడు భాస్కర్ నాయుడు.**



ఆలూరు ఫిబ్రవరి 24 వాస్తవ తెలంగాణ న్యూస్:- తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి టిడిపి వాల్మీకి సాధికారత జిల్లా అధ్యక్షుడు భాస్కర్ నాయుడు మాట్లాడుతూ ఆదివారం.ఉదయం 10 గంటలకుఎం ఆర్ సి ఫంక్షన్ హాల్ సుంకేసుల రోడ్డు, కర్నూల్ నందురాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బిటి నాయుడు సూచనల మేరకు జయహో బీసీ మహాసభ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ జయహో బీసీ మహాసభకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు , మరియు మాజీ మంత్రివర్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర హాజరవుతారు. కావున ప్రతి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున బి సి నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభిమానులు విశేషంగా తరలివచ్చి జయహో బీసీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కావున ప్రతి బీసీ సోదరుడు జయహో బీసీ కార్యక్రమానికి హాజరై బీసీల సత్తా చాటుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించడానికి ప్రతి బీసీ సోదరుడు సోదరి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేస్తూ ప్రతి ఒక్కరినీ ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది బీసీలు పాల్గొన్నారు.

# ఆలూరులో కామ్రేడ్ చదువుల రామయ్య 32వ వర్ధంతి ఘనంగా జరుపుకున్న సిపిఐ నాయకులు.

ఆలూరు ఫిబ్రవరి 24 వాస్తవ తెలంగాణ న్యూస్:ఆలూరు సిపిఐ




పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ చదువుల రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి32వ వర్ధంతిని సిపిఐ నాయకులునివాళులర్పించి ఘనంగా జరుపుకున్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆలూరు మండలం కేంద్రంలో ని సిపిఐ కార్యాలయం లో సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ పి రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కామ్రేడ్ కే భూపేష్ ముఖ్య అతిథులుగా హాజరై చదువుల రామయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, భూస్వాములకు పెత్తందారులకు సింహ స్వప్నం వారికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి పేద ప్రజలకు అండగా ఉన్నటువంటి వ్యక్తి చదువుల రామయ్య గారు అన్నారు, అదేవిధంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో అనేక భూ పోరాటాలు చేసి భూములు పంచిన ఘన చరిత్ర వారిది ప్రధానంగా పత్తికొండ ప్రాంతానికి రాజోలు బండ కుడి కాలువ ద్వారా నీళ్లు ఇవ్వాలని పోరాటం మొదలుపెట్టి కాలక్రమంలో కృష్ణా జలాలు పత్తికొండ ప్రాంతానికి ప్రధానంగా ద్వారా రాయలసీమకు నీళ్లు మళ్లించాలని పోరాటం మొదలుపెట్టి నేటి కాలంలో హంద్రీ నీవా కాలువ ద్వారా పత్తికొండ ప్రాంతానికి త్రాగునీరు సాగినీరు తీసుకురావడంలో సిపిఐ పోరాట ఫలితమే అని గుర్తు చేశారు చేసి ఇల్లు లేని పేదలకు ఇల్లు స్థలాలు ఇచ్చి పట్టాలు ఇప్పిచ్చి ఎంతోమందికి జీవితాలను కల్పించినటువంటి మహనీయులు అన్నారు. అప్పటి హత్య రాజకీయాలకు భయపడకుండగా పార్టీ బలోపేతం కోసం ఆయన చాలా కృషి చేశారు అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం నాయకులు కార్యక్రమం కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ ప్రజాసంఘ నాయకులకు వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా కార్యదర్శి కె హెూతూరప్ప ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు శివ, పెద్ద హెూతూరు గ్రామ కార్యదర్శి నాగరాజు, సిద్ధలింగ, తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలపై అలుపెరుగని పోరాటం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతున్న సర్దార్ శివకుమార్.

గూడూరు,వాస్తవ తెలంగాణ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై కేంద్ర, రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు గూడూరు నియోజకవర్గంలో సమిష్టిగా పోరాడాలని ఏఐటియూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి కోరారు. గూడూరు పట్టణంలోని గమళ్ళపాళెం ప్రాంతంలో ఏర్పాటై ఉన్న సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో నియోజక వర్గంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులు చర్చించారు. అనంతరం ఏఐటియూసీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గతేడాది నవంబరులో నియోజకవర్గ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయన్నారు. దేశ, రాష్ట్ర స్దాయిలో పార్టీ పిలుపునిచ్చే కార్యక్రమాలను గూడూరులో విజయవంతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని వైకాపా ప్రభుత్వం చెప్పినప్పటికీ హామీని అమలు చేయలేదన్నారు. వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐటియూసీ జిల్లా సహాయ కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ




తిరుపతి జిల్లాలో పార్టీ పటిష్టంగా ఉందన్నారు. గూడూరులోనూ పార్టీ బలోపేతానికి, అనుబంధ సంఘాల పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీకేఎంయు జిల్లా కార్యదర్శి సీహెచ్ ప్రభాకర్, ఏఐటియూసీ జిల్లా సహాయ కార్యదర్శి శివకుమార్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశికుమార్, నాయకులు చంద్రయ్య, నారాయణ, గుండాల రమేష్, మురళి, సుబ్రమణ్యం, యాకోబు, క్రిష్ణ, భాస్కర్,

# మహిళాభివృద్ధి చేసిన ఘనత జగన్ దే.

చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం లో 4 వ విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఏలూరు పార్లమెంట్ వైఎస్ఆర్సిపి అభ్యర్థి కారుమూరి.సునీల్, చింతలపూడి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి కంభం.విజయ రాజు హాజరయ్యారు.733 గ్రూపులకు గాను, 8 కోట్ల 55 లక్షల నాలుగో విడత ఆసరా చెక్కును రిలీజ్ చేశారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి సునీల్, ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజు లు మాట్లాడుతూ మహిళల స్వయం సమృద్ధికి, స్వశక్తితో మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆలోచనతో మహిళా సంఘాలకు ఆసరా నిధులను మంజూరు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ ఒక్కడేనని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మహిళలందరూ మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి చేసే వరకు ఎన్నికల సంగ్రామంలో ముందు నడవాలని కోరారు. తామిద్దరిని మీరందరూ ఆశీర్వదించి రాబోయేఎన్నికలలో అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.అనంతరం డ్వాక్రా మహిళలు స్వయంగా తయారుచేసిన ఆభరణాలు, చేనేత వస్త్రాలు,తినుబండారాల స్టాల్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన. నాగలక్ష్మి, జడ్పీటీసీ పోల్నాటి. బాబ్జి,ఏలూరు జిల్లా యూత్ అధ్యక్షులు పడమటి.గిరిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి. వీరాంజనేయులు, పట్టణ అధ్యక్షులు చిటికెల. అచ్యుతరామయ్య ,




రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ జ్యోతి రెడ్డి ,వైఎస్ఆర్ సీపీ నాయకులు మేడవరపు. విద్యాసాగర్, మండవల్లి సోంబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తాటికుంట.రవి, అక్బర్ గారు, మసీదు అధ్యక్షులు జిలాని, పంతగాని. వెంకన్న,చింతలపూడి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సాయిల. స్వాతి, వైఎస్ఆర్సిపి నాయకులు బత్తిన.చిన్నా, గూడపాటి రాధాకృష్ణ, భావన ఋషి ,మండల జేసీఎస్ కన్వీనర్ పార్థసారథి, చిప్పడా వెంకన్న , నేత్రు గణేష్ యాదవ్, టౌన్ యూత్ అధ్యక్షులు కాసర బన్నీ, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ శాతం పెంచే లక్ష్యంగా జిల్లాలో జోరుగా స్వీప్ కార్యక్రమాలు 92% శాతం ఓటింగ్ పెంచాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశం

**వైద్య శాఖ, మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలు.**

ఏలూరు వాస్తవ తెలంగాణ న్యూస్ : రానున్న ఎన్నికలలో జిల్లాలో పోలింగ్ శాతం పెంచే లక్ష్యంగా స్వీప్ కార్యక్రమాలు జోరుగా జరుగుతున్నాయని స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. 2019 సర్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో 79.77% పోలింగ్ నమోదు కాగా జిల్లాలో 83.75% నమోదు అయ్యిందన్నారు. జిల్లాలో అత్యల్పంగా ఏలూరు నియోజకవర్గంలో ఓటింగ్ శాతం 68.10%గా నమోదయ్యిందని, ఇది రాష్ట్ర అవరేజ్ కన్నా తక్కువని గుర్తు చేసారు. జిల్లాలో 409 పోలింగ్ కేంద్రాలలో రాష్ట్రలో నమోదైన పోలింగ్ శాతం కన్నా తక్కువ ఓటింగ్ నమోదు అయ్యిందని దీనికి ప్రధాన కారణం పట్టణ ప్రాంతాలలో ఉన్న ఎగువ శ్రేణి వర్గం, యువత ఓటింగ్ ప్రక్రియలో భాగస్వామ్యం కాకపోవడమని అన్నారు. అందుకే రానున్న ఎన్నికలలో 92% ఓటింగ్ శాతం పెంచే విదంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఓటర్స్ టర్న్ అవుట్ ప్రణాళికను ఆమోదించారని దానిలో భాగంగా జిల్లాలో అన్ని ప్రాంతాలలో స్వీప్ కార్యక్రమాలు చేపడుతూ ఓటర్లను చైతన్య పరుస్తున్నామని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు.ఒక్కరోజులో 40000 మంది జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఓటర్ల అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని జిల్లా వైద్య అధికారి సెర్మిష్ఠ, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మావతి అన్నారు. జిల్లా వ్యాప్తంగా 62 ప్రాధమిక ఆరోగ్యం కేంద్రాల పరిధిలో 150 మంది వైద్యులు,




463 మంది వైద్య సిబ్బంది, 725 మంది ఎ.ఎన్.ఎంలు, 1789 మంది ఆశా కార్యకర్తలు, 6375 మంది పారా వైద్య సిబ్బంది పాల్గొన్నారని, అలాగే 3500 మంది అంగన్వాడీ సిబ్బంది పాల్గొని 40000 ఓటర్ల భాగస్వామ్యంతో జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, మానవహారాలు చెప్పట్టడం జరిగిందని అన్నారు. ముందుగా సిబ్బంది అందరు స్టేడియం నుంచి ఫైర్ స్టేషన్ కూడలి వరకు అధిక సంఖ్యలో వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశుసంక్షేమ శాఖ సిబ్బంది ర్యాలీగా వెళ్ళి మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం ఓటు హక్కును వినియోగించు కోవాలని నినాదాలు చేసి, పబ్లిక్ తో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం లో జాయింట్ డైరెక్టర్ పశుసంవర్ధక శాఖ నెహ్రూబాబు, అధిక సంఖ్యలో ఎ.ఎన్.ఎంలు ఆశా, అంగన్వాడీ

# ఆలూరు నియోజకవర్గం లోవైసిపి జిల్లా అధిష్టానం నిర్ణయాలతో విసిగి ఆపార్టీకి రాజీనామా చేసిన ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ.

ఆలూరు ఫిబ్రవరి 24 వాస్తవ తెలంగాణ న్యూస్:-ఆలూరు వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధిష్టానం ఏకపక్ష నిర్ణయాలతో తాను వైఎస్ఆర్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ అన్నారు. శనివారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ నీ కంచుకోటగా నిలిపిన నాయకుడు మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంత్రి జయరాం చలవ వలనే ఆలూరు ఫ్యాక్షన్ కు దూరమైందన్నారు. అలాంటి నాయకుడును జిల్లా అధిష్టానం నాయకులు అవమాన పరుస్తున్నడం బాధాకరమన్నారు. ఆలూరు నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు చేపడుతున్న మంత్రికి, ఇటు ఆ పార్టీ నాయకులకు సమాచారం ఇవ్వకపోవడం తమక బాధాకరమని, దీంతో తాము ఇన్ని ఏళ్ళుగా పార్టీని కాపాడుకుంటూ వస్తున్నామని, ఆలూరులో పార్టీని, నాయకులను, కార్యకర్తలను అండగా నిలిచిన మంత్రి జయరామ్ ను జిల్లా అధిష్టానం పక్కన పెట్టడం సో చనియమన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆలూరు నియోజవర్గంపై, జరుగుతున్న పరిణామలపై దృష్టి సాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. రెడ్ల పెత్తందారికి కొందరు రాజ్య మార్గానికి బాసట లు వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ వీరేష్, దేగులపాడు సర్పంచ్ నీలకంత తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కావ్య క్రిష్ణారెడ్డిని




కావలి టౌన్ వాస్తవ తెలంగాణ న్యూస్ :కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కావ్య క్రిష్ణారెడ్డిని నియమించడం పట్ల తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేశారు. మొదటి జాబితాలోనే పేరు రావడంతో బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. కావలి టీడీపీ కార్యాలయం తెలుగు తమ్ముళ్ల సంబరాలతో కళకళ లాడింది. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కావలి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ...నన్ను కావలి టీడీపీ అభ్యర్థిగా నియమించినందుకు చంద్రబాబుకి, పవన్ కళ్యాణ్ కి న్యవాదములుతెలియజేస్తున్నాను.. నా టికెట్ రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు.. కావలిని కాపు కాసేందుకు ఎప్పుడూ ఉంటానని, ప్రతి ఒక్కరినీ కలుపుకుంటూ పోతానని, మంచి మెజారిటీ తో గెలిపించలాన్నారు.. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు.. వ్యవసాయం, పారిశ్రామిక రంగం రెండింటి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.. శాంతి భద్రతలు కాపాడటానికి, ప్రశాంత వాతావరణం కల్పించడానికి కృషి చేస్తానన్నారు.. కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు పయనింప చేస్తానని అన్నారు. కావలి నియోజకవర్గ మాజీ టీడీపీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ.కావ్య క్రిష్ణారెడ్డి కి తొలి జాబితాలో పేరు రావడం సంతోషం. టికెట్ ఎవరికైచ్చినా గెలుపుకు కృషి చేస్తామని, తెలుగుదేశం జెండా ఎగురావేయడం జరిగిందని చంద్రబాబుకి చెప్పడం జరిగింది.. కల్మషాలు లేకుండా కలసి పనిచేస్తాం అన్నారు.. వాలంటీర్లను చూసి ఎవ్వరూ భయపడ వలసిన అవసరం లేదు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం అందిరికీ అన్ని పథకాలు అందించడం జరుగుతుంది.. భారీ మెజారిటీ తో గెలిపిస్తాం అన్నారు.. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, పట్టణ కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శిలు మలిశెట్టి వెంకటేశ్వర్లు,మొగిలి కల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, బీద గిరిధర్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కలెక్టర్ జన్నత్ హుస్సేన్ మృతి పై తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసిన జడ్పీ కో ఆప్షన్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :నెల్లూరు జిల్లాలో కలెక్టర్ గా పనిచేసి అన్నివర్గాల ప్రజలు మన్ననలు పొందిన జన్నత్ హుస్సేన్ మృతి పై నెల్లూరు జడ్పీ సభ్యులు కోఆప్టెడ్ షేక్ గాజుల తాజుద్దీన్ , జనవిజ్ఞాన వేదిక నెల్లూరు జిల్లా రజతోత్సవ అధ్యక్షులు షేక్ గాజుల పారుఖ్ అలీ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. జన్నత్ హుస్సేన్ పనిచేసిన కాలంలో జిల్లాలో అన్నివర్గాల ప్రజలు ముఖ్యంగా ఉదయగిరి ఆత్మకూరు నియోజకవర్గ మెట్ట ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పేదవర్గాలకు మేలుచేసే ఉద్యోగం ఉపాధి కార్యక్రమాలు అమలు చేసి ప్రజా మన్ననలు పొందారని తెలిపారు.ఈసందర్భంగా నెల్లూరు జిల్లా లో కలెక్టర్ గా పనిచేసి వైయస్సార్ ముఖ్యమంత్రి పేషీ లో ప్రధాన కార్యదర్శి గా పనిచేసిన జన్నత్ హుస్సేన్, నెల్లూరు జిల్లా చరిత్ర లో గొప్ప గా పనిచేసిన యస్ ఆర్ శంకరన్ లాంటి కలెక్టర్ కోవలో జన్నత్ హుస్సేన్ వస్తారని తెలిపారు. జన్నత్ హుస్సేన్ కుమారుడు నిస్సార్ హుస్సేన్ కు షేక్ గాజుల తాజుద్దీన్ ఫోన్ చేసి వారి మృతి పై తీవ్ర సంతాపాన్ని వ్యక్తం



# పల్స్ పోలియోపై ఉపాధ్యాయులకు శిక్షణ

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరిలోని స్థానిక శ్రీ శక్తి భవనంలో పల్స్ పోలియో కార్యక్రమం పై ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు జరిగాయి ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మార్చి 3 4 5వ తేదీ లలో జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు పల్స్ పోలియో పై ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి ఈశ్వరమ్మ ఎంఈఓ శ్రీనివాసరావు డాక్టర్ వినీత ఆరోగ్య విద్య వైద్యాధికారి కలస్పాటి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు



# ఉదయగిరి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన




ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతులకు ఉరితాడు అని రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య ఉదయగిరి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు వ్యవసాయ రంగానికి సక్రమంగా విద్యుత్ అందించకపోగా మీటర్లు ఏర్పాటు చేయాలనుకోవడం చాలా విచారకరం అన్నారు ప్రభుత్వం నుంచే ఏడు గంటల విద్యుత్ సరఫరా లో పలుమార్లు అంతరాయం ఏర్పడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాల గురవయ్య సిఐటియు నాయకులు కోడి రమణయ్య తదితర నాయకులు పాల్గొన్నారు

# చట్టాలపై విద్యార్థులకు అవగాహన

ఉదయగిరి ఫిబ్రవరి24 వాస్తవ తెలంగాణ ప్రతినిది :ఉదయగిరి జూనియర్ సివిల్ జడ్జి జె అంజయ్య ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకుచట్టాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో దిశా చట్టం, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ తదితర అంశాలపై సమగ్రంగా విద్యార్థులతో చర్చించారు. బాల్య వివాహాలకు తలపడితే అలాంటి తల్లిదండ్రులకు ఎలాంటి శిక్షలు ఉంటాయో వివరించారు. దిశా చట్టం గురించి ఆ చట్టం ఏ విధంగా రక్షణ నిస్తుంది అనే అంశాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోన్యాయవాదులు సంధి రెడ్డి రామారావు, పి జె షరీఫ్, ఉదయగిరి ఎస్ ఐ ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అరంగెట్రం తోనే కాకర్లకు పోటీ చేసే అవకాశం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్ కు రాజకీయ అరంగేటడంతోనే పోటీ చేసే అవకాశం లభించిందని ప్రవాస భారతీయుడు సురేష్ ఏడాది క్రితం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు సీటు విషయంలో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొన్నారు ఎట్టకేలకు ఆయనకు ఆయనకు అవకాశం లభించింది



# ఉదయగిరిలో 843 గృహాలకు రిజిస్ట్రేషన్ పూర్తి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి:మండల కేంద్రమైన ఉదయగిరి మండలంలో జగనన్న పక్క గృహాల రిజిస్ట్రేషన్ ను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో డి ఈశ్వరమ్మ పేర్కొన్నారు ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలములో 989 గృహాలకు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 843 గృహాలకు రిజిస్ట్రేషన్ పూర్తయిందని మిగిలిన గృహాల రిజిస్ట్రేషన్ కార్యదర్శులు త్వరగా పూర్తి చేయాలి అన్నారు



# తొలిజాబితాలో లేని ఆత్మకూరు




## శాసనసభ అభ్యర్థి పై ఆందోళన

ఆత్మకూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :రాష్ట్రంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో శనివారం పోటీ చేసే శాసన సభ్యులు 60మంది పేర్లను తొలి జాబితా కింద ప్రకటించారు ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10నియోజకవర్గాలలో అత్యంత కీలకమైన నియోజకవర్గం ఆత్మకూరు ఈ నియోజకవర్గానికి నియోజకవర్గ ఇంచార్జ్ గా ప్రస్తుత శాసన సభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఉన్నారు ఆయన ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వై.ఎస్.ఆర్.సిపి టిక్కెట్టు మీద వెంకటగిరి నుంచి పోటీ చేసి గెలుపొందారు గత ఆరు నెలల కిందట అధికార పార్టీ పై ధ్వజమెతి రెబల్ గా మారి ఆ పార్టీ నుండి బయటికి వచ్చారు తెలుగుదేశం పార్టీ లో చంద్రబాబు నాయుడు సమక్షంలో చేరిన ఆనం రామనారాయణ రెడ్డి కి ఆత్మకురు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు ఆయన గతంలో ఈ నియోజకవర్గం నుండే కాంగ్రెస్ పార్టీ టిక్కెట్టు మీద శాసన సభకు ఎన్నికై రాష్ట్ర మంత్రిగా కూడా పని చేసారు కాగా ప్రస్తుతం జరగబోయే ఎన్నికల్లో ఆత్మకురు నియోజకవర్గ బాధ్యతలు చేపట్టిన ఇక్కడ నుండి పోటీ చేసేందుకు అయిష్టత చూపుతున్నారు?తెలుగుదేశం పార్టీ శనివారం ప్రకటించిన తొలి జాబితాలో ఆత్మకురు లేకపోవడం పార్టీ కార్యకర్తలను పార్టీ లోని నియోజకవర్గంలోని ముఖ్యనాయకులు చర్చించుకుంటున్నారు తెలుగుదేశం పార్టీ నుండి రామనారాయణరెడ్డి పోటీ చేస్తారా లేక

# భానుడు భగభగ మూగజీవాలు విలవిల



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :వేసవికాలం సమీపిస్తుండటంతో ఎండలను భరించలేక మూగజీవాలు ఓ చెట్టు కింద సేద తీరే దృశ్యం వాస్తవ తెలంగాణ కంటపడింది ఉదయగిరి మండలం దాసరపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై భానుడి తాపానికి తట్టుకోలేక మూగజీవాలు ఓ చెట్టు కింద సేద తీరుతున్నాయి ఫిబ్రవరిలోనే ఎండలు ఇలా ఉంటే మార్చిలో పరిస్థితి ఎలా ఉంటుందోనన ప్రజలు

# తిరుపతిని రాజధానిగా ప్రకటించాలి

మాజీ కేంద్రమంత్రి సి.డబ్ల్యు సి.మెంబర్ చింతా మోహన్

నెల్లూరు.(వాస్తవ తెలంగాణ ప్రతినిది) :విభజన ఆంధ్రప్రదేశ్ కు నూతన రాజధాని గా తిరుపతిలో పెట్టాలని మాజీ కేంద్రమంత్రి సి.డబ్ల్యు సి.మెంబర్ చింతా మోహన్ డిమాండ్ చేశారు. ఒకప్పుడు 1957లో ఆంద్రప్రదేశ్ రాజధాని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని కర్నూల్ లో ఉండేదని ఆ తరువాత హైదరాబాద్ కు మార్చారన్నారు ఇప్పుడు ప్రస్తుతం విభజన ఆంద్రప్రదేశ్ కు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తుళ్లూరు ప్రకటించగా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు అంటూ ముందుకు సాగుతున్నారు. బ్రహ్మం గారు కాలజ్ఞానంలో వ్రాసినట్లు తిరుపతిలో రాజధాని ఏర్పాటు అవుతుందని రాజధాని అవసరమైన అన్ని వనరులు తిరుపతి దగ్గర ఉన్నాయన్నారు. లక్షల ఎకరాల ప్రభుత్వ భూమి అంతర్జాతీయ విమానాశ్రయం లాంటిది తిరుపతిలో ఉన్నాయన్నారు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అధికార పక్షం అయినటువంటి వైసీపీ ప్రభుత్వాన్ని ప్రతిపక్ష పార్టీ అయినటువంటి తెలుగుదేశం పార్టీ ని ప్రజలు నమ్మటం లేదని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గాలి వీస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ లోనే అభివృద్ధి సాధ్యమన్నారు ఆంద్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా రావాలంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీ కె సాధ్యమన్నారు. ఎస్సిలంతా ప్రభుత్వ ఉద్యోగులంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారన్నారు రాష్ట్రంలో ఇందిరా ప్రభంజనం మొదలైందని 175 స్థానాలకు గాను 130 స్థానాలు కాంగ్రెస్ గెలుచుకుంటుందని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం లో నిరుపేదలంతా అప్పుల ఊబిలో కూడుకొని పోయిఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెండు లక్షల లోపు అప్పుఉన్న నిరుపేదలందరవి మాఫీ చేస్తామన్నారు బిజెపి విశయానికి వస్తే ప్రస-్తతం నరేంద్ర మోడీ ప్రభుత్వం లో నిరుద్యోగ సమస్య పెరిగిందని ధరలు అధికంగా పెరిగాయన్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం కేవలం కార్పొరేట్ వారికే ప్రధమ ప్రాధాన్యత ఇస్తుంది అని అన్నారు. జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కూడా యూపీఏ ప్రభుత్వం ఏర్పడుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు




# నెల్లూరుజిల్లాలో క్లీన్ స్వీప్ చేస్తాం



నెల్లూరుసిటీ టిడిపి అభ్యర్థి నారాయణ వెల్లడి.

నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి నెల్లూరుజిల్లాలోని పదికి పది అసెంబ్లీ సీట్లను, రెండు పార్లమెంటు సీట్లను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోబోతుందని మాజీ మంత్రి, నెల్లూరు నగర టిడిపి అభ్యర్థి పొంగూరు నారాయణ ధీమా వ్యక్తం చేశారు. ఇవాళ చంద్రబాబు ప్రకటించిన అభ్యర్థుల తొలి జాబితాలో నెల్లూరు సిటీ అభ్యర్థిగా నారాయణ పేరును ప్రకటించిన నేపథ్యంలో ఆయన నెల్లూరులో మీడియాతో మాట్లాడారు. మొదటి జాబితాలోనే తన పేరును ప్రకటించినందుకు టిడిపి అధినేత చంద్రబాబుకు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో ఉమ్మడి నెల్లూరుజిల్లాలోని అన్నీ స్థానాలను తెలుగుదేశం %--% జనసేన కూటమి కైవసం చేసుకుంటుందని, ఆ దిశగా తామంతా ఉమ్మడి కార్యాచరణతో ముందుకెళ్తామన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో గత ఎన్నికల్లో వైసీపికి అవకాశం కల్పించారని, అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆ నమ్మకాన్ని వమ్ము చేశారని, ఫలితంగా నేడు ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే మొట్ట మొదటగా నెల్లూరులో పెండింగ్ లో ఉన్న అన్నీ పనులను పూర్తి చేస్తానని, నిరుపేదలందరికీ సొంతింటి కలను నెరవేరుస్తానని నారాయణ హామీ ఇచ్చారు.

# బొల్లినేనికి షాక్ ఇచ్చిన అధిష్టానం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : వచ్చే ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా కానీ పోటీ చేస్తానని నిన్న మొన్నటి వరకు మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు ధీమా వ్యక్తం చేశారు ఎవరు ఎన్ని కుట్రలు చేసినా అధిష్టానం తనకే టికెట్ ఇస్తుందని ఆశపడ్డారు కాగా ఇవాళ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన జాబితాలో బొల్లినేని పేరు లేకపోవడం ఆయన అభిమానులు కు కొంత షాక్ గురిచేస్తుంది ఆయన అభిప్రాయపడ్డారు



# ఉదయగిరి బిట్టు త్రీ సచివాల సిబ్బంది నిర్లక్ష్య ధోరణి

## పట్టించుకోని సంబంధిత అధికారులు

ఉదయగిరి పిబ్రవరి 24 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి లోని బిట్టు త్రీ సచివాలయ సిబ్బంది తీరు ప్రజలకు తీవ్ర ఇబ్బందులను గురి చేస్తున్నాయి.. ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలకు విరుద్ధంగా తమకు నచ్చిన టైంలో వస్తు ఎక్కడ కూడా ప్రభుత్వ విధివిధానాలను పాటించడం లేదు.. పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం పాటిస్తున్నారని ప్రజలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.. సచివాలయ సిబ్బంది ఎక్కడ కూడా డ్రెస్ కోడ్ పాటించకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరించడం పనుల నిమిత్తం సచివాలయానికి వచ్చే ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నియంత ధోరణి చూపుతున్నారు.. ఇలా ఎందుకు చేస్తున్నారని అడిగిన వారికి మాకేమీ పనులు ఉండవా మీకోసం ఇక్కడ 24 గంటలు కూర్చొని ఉండాల అంటూ . పేద ప్రజలకు ఇస్తున్న సమాధానాలు చూసి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణి మాని సచివాలయను పర్యవేక్షించాలని సిబ్బంది తీరు మెరుగుపరుచుకోకుంటే అటు అధికారులకు కే కాకుండా ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని తెలుపుతున్నారు విధుల పట్ల ఉదాసీనత ప్రదర్శిస్తున్న సిబ్బంది మీద శాఖపరమైన చర్యలు చేపట్టాలని కఠినంగా వ్యవహరించినప్పుడే సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకొని ప్రజలకు సేవలు చేయగలరని వారు తెలిపారు.. ఎంతో ఉన్నతమైన లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయాలు సిబ్బంది తీరుతో ప్రభుత్వం అధికారులు అబాసు పాలవుతున్నాయని ప్రజలకు చేరవలసిన లక్ష్యం దారి తప్పుతుందని కొంతమంది అధికారులే బాహ టంగా విమర్శించడం శోచనీయం సచివాలయం మీద సిబ్బంది మీద అధికారుల పర్యవేక్షణ పూర్తి స్థాయిలో విఫలమైందని ఇలాంటి సంఘటనలు నిరూపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలని ప్రజల పట్ల మర్యాదగా నడుచుకునే విధంగా చూసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




# ఆంధ్రప్రదేశ్ గడ్డమీద ఎగిరేది జగనన్న జెండానే



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరిలో ఎంత మంది పార్టీలు మారిన ఎంతమంది ఏం చేయాలనుకున్నా ఆంధ్రప్రదేశ్ గడ్డమీద ఎగిరేది జగనన్న అజెండానే ఉదయగిరి గడ్డమీద ఎగిరేది మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారి జెండానే ప్రతి ఒక్క గ్రామాల్లో ప్రతి ఒక్క ఇంటికి చేరని పథకం అంటూ లేదు లబ్ధిదారులకు లబ్ధి పొందని వారే లేరు కుల మతాలు చూడకుండా ప్రతి ఒక్కరికి అన్ని పథకాల అందజేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం ఉదయగిరి మెట్ట ప్రాంతం ఏది అన్న అభివృద్ధి చెందింది అభివృద్ధి చేశారు అని అంటే అది ఒక మేకపాటి వారి కుటుంబం వల్లే సాధ్యమైంది కాబట్టి ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకుని రాబోయే ఎన్నికల్లో మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరుకుంటున్నాను మన ఉదయగిరి మెట్ట ప్రాంతాన్ని ఇంకా అభివృద్ధి చేయడానికి మేకపాటి వారి కుటుంబం మరింత కృషి చేస్తారని ఆశిస్తూ ఉన్నారని సేకునాలపల్లి సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు

## సంగారెడ్డి మండలం స్వయం పరిపాలన దినోత్సవం



సంగారెడ్డి వాస్తు తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం :సంగారెడ్డి మండలంలోని ఈదీపల్లి పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు విద్యాబోధన. ఈ సమావేశంలో ప్రతిభఖన వర్షం విద్యార్థులకు హెచ్ఎం కిరణ్ కుమారి బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి జిల్లాలో ఈనెల 28 నుంచి జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు కలెక్టర్ వల్లూరు క్రాంతి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 52 పరీక్ష కేంద్రాలు ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 32 వేల 153 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని చెప్పారు పరీక్ష ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు తొమ్మిది గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించమని అన్నారు. విద్యార్థులందరూ తమ ఏర్పాట్లు పూర్తి చేసుకుని పరీక్షకు ఉదయం 9 గంటల లోపం ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఉండాలని సూచించారు.



## సంగారెడ్డి జిల్లా కంది మండలం ఉచితంగా సైకిల్ పంపిణీ చేసిన రోటరీ క్లబ్

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :కంది మండల కేంద్రంలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు శనివారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా సైకిలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో రోటరీ క్లబ్ సభ్యులు లింగ గౌడ్ మాట్లాడుతూ ఎవరు చదువుకు దూరం కావద్దని పట్టుదలతో చదవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## బిల్లులకు నాది భరోసా మంత్రి రాజనర్సింహ దామోదర్



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం :అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులకు తనదే గ్యారెంటీ అని చేపట్టిన పనులకు సంబంధించి పెండింగ్లో ఉన్న బిల్లులను ఇప్పిస్తామని మంత్రి దామోదర్ రాజనర్సింహ భరోసా ఇచ్చారు. జహీరాబాద్ మునిసిపాలిటీ అభివృద్ధిపై కలెక్టర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు మున్సిపాలిటీ ఆదాయ వేదాలు మౌలిక వసతులపై ఆరా తీశారు. జహీరాబాద్ మున్సిపాలిటీ ఏరియాలో ఇలాంటి పెండింగ్ బిల్లు లేకుండా ఇప్పిస్తానని మంత్రి దామోదర్ రాజనర్సింహ భరోసా ఇచ్చారు.

## చందిప్ప మరకత శివాలయం లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలంలోని చందిప్ప గ్రామంలోని శ్రీ మరకత లింగేశ్వర స్వామి దేవస్థానం నందు మాఘ మాస పౌర్ణమి పురస్కరించుకొని ఆలయ కమిటీ సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక సత్యనారాయణ స్వామి కథ నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో గోదావరిఖని లో శనివారం నిర్వహించిన విజయసంకల్ప యాత్ర.

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,శనివారం రోజున బీజేపీ ఆధ్వర్యంలో గోదావరిఖని లో నిర్వహిస్తున్న విజయసంకల్ప యాత్ర సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రావుల రాజేందర్,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,జిల్లా ఉపాధ్యక్షురాలు మాతంగి రేణుక,నాయకులు కొమ్మ శ్రీనివాస్, బీజేపీ జనగామ జోన్ మండల అధ్యక్షులు మామిడి సంపత్,విట్టల్ నగర్ జోన్ మండల అధ్యక్షులు అడ్డురి రాజేష్,రామగుండం జోన్ మండల అధ్యక్షులు మంద శ్రీనివాస్,అడ్డగుంటపల్లి జోన్ మండల అద్యక్షులు అరిగెల శ్రావణ్,8వ కాలనీ జోన్ మండల అధ్యక్షులు లింగం నాయక్ బీజేపీ నాయకులు గుండ్రతి మల్లయ్య,వేణురెడ్డి,విజయలక్ష్మీ పాల్గొన్నారు



## లాస్య నందిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

నర్సాపూర్,వాస్తవ తెలంగాణ//రోడ్డు ప్రమాదంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణించిన సందర్భంగా శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి హైదరాబాద్ లోని కారా%ంనా లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే లాస్య నందిత మరణించటం చాలా బాధాకరమన్నారు. చిన్న వయసంలోనే ఎమ్మెల్యే గెలుపొందడం చాలా సంతోసించమని ఆ సంతోషం ఎంత కాలం నిలవలేదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి బాధపడ్డారు. లాస్య నందిత ఆత్మ శాంతించాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జెడ్పీ కో -ఆప్షన్ సభ్యులు మన్సూర్ , గౌరి వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు



## సేవ్ మాదారం' పేరుతో ఆందోళన

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:జిన్నారం మండలం మాదారంలో ఉన్న కంకర క్వారీల నుంచి రోజూ అవస్థలు పడుతున్నామని గ్రామ యువకులు శనివారం ఆందోళన వ్యక్తం చేశారు. 'సేవ్ మాదారం' పేరుతో యువకులు కొన్ని రోజులుగా కంకర క్వారీల వద్ద ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నారు. మైనింగ్, పీసీబీ, జువాలాజీ కార్యాలయాల్లో ఫిర్యాదుల చేశారు. ఎనిమిదింటికి నోటీసులు మాత్రమే ఇచ్చారని, మూసివేత ఉత్తర్వులు ఇవ్వాలని యువకులు కోరారు. గ్రామాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.




## కాంగ్రెస్ పార్టీ లో భారీగా చేరికలు

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) : కూకట్ పల్లి నియోజకవర్గం ముసాపేట కి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు ముసాపేట మాజీ సర్పంచ్ తూము శ్రీనివాస్ రావు, కర్కా పెంటయ్య, మాజీ కౌన్సిలర్ తూము ఎల్లా రావు, ట్రేడ్ యూనియన్ నాయకులు కర్కా నాగరాజు, తదితరులు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీపా దాస్ మున్షి గుప్తా , కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సమక్షంలో, ఏ బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీభవన్ లొ కాంగ్రెస్ పార్టీ లొ చేరరు. ఈ కార్యక్రమంలొ ప్రోటోకల్ కార్యదర్శి సూరజ్ తివారి, సాదు ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిబాబు, రాజిరెడ్డి, పాండు ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, ఎం సంతోష్ కుమార్ పాల్గొన్నారు



## టంగుటూరు గ్రామంలో పండ్ల మొక్కల పెంపకం




శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :రంగారెడ్డి జిల్లా, శంకర్పల్లి మండలం, టంగుటూరు గ్రామంలో పండ్ల మొక్కల పెంపకం మరియు అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమం చేపట్టారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ గోపాల్ హాజరై మాట్లాడుతూ మొక్కలు మానవ జీవితంలో చాలా ప్రాముఖ్యమైనవి,చెట్ల వల్ల ప్రాణ వాయువు లభిస్తుంది, సమస్త మానవకోటికి ఆహారం, కలప మొదలగునవి చెట్ల వల్లనే లభిస్తున్నాయి, పండ్ల చెట్లు ఇంటి పెరట్లో పెంచుకోవడం వల్ల రసాయనాలు లేని పండ్లు లభించుటఏ కాక ఖర్చు తగ్గుతుంది,అంతేకాక రైతులకు 0.20 ఏకర విస్తీర్ణంలో పండ్ల తోటలు మరియు డ్రిప్ ఉచితంగా ఈవ్వబడుతుంది, మరియు శివ మారయ్య దేవాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు (అవెన్యూ ప్లాంటేషన్) ఈ కార్యక్రమానికి, గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, గ్రామ వార్డ్ మెంబర్స్, ఎఫ్ ఏ ఐ ప్రతినిధులు శశి, చక్రి, నందిని బాలవికాస ప్రతినిధులు విక్రమ్, రెహమాన్, రాజ్ కుమార్, శివ మారయ్య గుడి కమిటీ సభ్యులు మాణిక్ రెడ్డి, సురేందర్, బలవంత్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి,పంచాయతీ కార్యదర్శి నర్సింహా రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ కార్మికుడు కుటుంబానికి ఆర్థిక సాయం ఇప్పించిన కాంగ్రెస్ నాయకులు

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) : కూకట్ పల్లి నియోజకవర్గంలో సెంట్రింగ్ కార్మికుడు జి. నారాయణ ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి తీవ్ర గాయాలతో కె పి హెచ్ బి కాలనీలోని సంఖ్యా హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా దురదృష్టవశాత్తు బాధితుడు మృతి చెందడు. విషయం తెలిసిన కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి . కొప్పిశెట్టి దినేష్ కుమార్, బాధిత కుటుంబని పరామర్శించి, గుత్తా దారుని తో మాట్లాడి 15 లక్షలు రూపాయలు బాధిత కుటుంబానికి ఇప్పించారు.



## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి... జూనియర్ సివిల్ జడ్జి కె అనిత

నర్సాపూర్,వాస్తవ తెలంగాణ// చట్టాల పై గ్రామీణ ప్రాంత ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలలి జూనియర్ సివిల్ న్యాయమూర్తి కె అనిత అన్నారు. శనివారం నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనీ సూచించారు. పిల్లలను దత్తత తీసుకోవాలనుకుంటే చట్ట బద్ధంగా తీసుకోవాలి తెలిపారు. స్థిరాసులను తెల్ల పేపర్ పై కానీ, బాండ్ పేపర్ పై గాని విక్రయాలు జరుపవద్దనీ, చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అన్నారు. వృద్ధుల పట్ల కుటుంబ సభ్యులు అలసత్వం వహిస్తే చట్టరీత్యా తగు చర్యలు తీసుకోబడతాయని అన్నారు. అనంతరం పి.ఎల్.సి. కేసులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి. స్వరూప రాణి, శ్రీనివాస్ రెడ్డి, కే. పద్మావతి కోర్టు సూపర్డెంట్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన చౌట కుర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్

చౌట కుర్,వాస్తవ తెలంగాణ న్యూస :సంగారెడ్డి జిల్లా చోట కుర్ మండల పరిధిలోని గంగోజిపేటలో శనివారం రోజున రాష్ట్ర వైద్య శాఖ మంత్రివర్యుల దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం పది లక్షల ఎన్ ఆర్ జి ఎస్ సి సి రోడ్డు నిర్మాణ పనులు కు ముఖ్య అతిథిగా నాతి దశరథ్ హాజరై పనులను ప్రారంభించారు దశరథ్ మాట్లాడుతూ ఆందోల్ టైగర్ మా ప్రియతమ నాయకులు ప్రతి గ్రామానికి సిసి రోడ్ల ఏర్పాటు కొరకై ప్రతి గ్రామానికి 5 లక్షల నుండి 10 లక్షలు గ్రామాలకు నిధులు పంపడం జరిగింది అన్నారు మండల పరిధి లోని చాలా గ్రామాల సిసి రోడ్ల పనులు ప్రారంభమయ్యాయి అని అన్నారు రాబోయే రోజుల్లో ప్రతి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు మండల తరపున మంత్రివర్యులకు దామోదర రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలా గౌడ్, మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు దానం పల్లి సుధాకర్, ఉపాధ్యక్షులు గౌస్, భాస్కర్, సామయ్య, మన్సూర్, రాజా గౌడ్, ప్రకాష్, శ్రవణ్ కుమార్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌బీ టిఆర్ఎస్ పార్టీలు ఒకటి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో ఒకటే అని దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. సంగారెడ్డి లోని నిర్వహించిన విజయ సంకల్ప యాత్రలో ఆయన పాల్గొన్నారు, కెసిఆర్ ఒకటే అని వారిద్దరూ ఇండియా కూటమిలో కొనసాగుతున్నారని ఆయన తెలిపారు. లిక్కర్ కుంభకోణంలో ఇరుక్కున్న కేజ్రీవాల్ త్వరలోనే జైలుకు పోతారని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిఆర్ఎస్ బిజెపి ఒకటని ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఎన్ని పార్టీలు ఈ ప్రచారాలు చేసిన మళ్లీ వచ్చేది బిజెపి పార్టీ అని ఆయన సూచించారు.



## నూతన తాహసిల్దార్ ను కలిసిన మాదారం నాయకులు

జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల నూతన తాహసిల్దార్ బిక్షపతిని రెవెన్యూ కార్యాలయంలో శనివారం మాదారం మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలానికి రావడంపై సంతోషం వ్యక్తం ఘనంగా సన్మానించారు. మండలంలోని భూ సమస్యల పరిష్కారానికి కృషి అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, నాయకులు గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## జిన్నారం ఎంపీపీ అవిశ్వాసంపై స్టే



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ బిఆర్ఎస్ ఎంపీటీసీలు ప్రవేశపెట్టిన అవిశ్వాసంపై హైకోర్టు స్టే విధించింది. ఎంపీపీపై అవిశ్వాసం ప్రతి పాదిస్తూ ఐదుగురు బిఆర్ఎస్ ఎంపీటీసీ సభ్యులు ఫిబ్రవరి 2న ఆర్డీవో రవీంద్రరెడ్డికి నోటీసులు ఇవ్వగా.. ఆయన ఈనెల 26న అవిశ్వాసం ఉంటుందని ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో ఎంపీపీ రవీందర్ గౌడ్ హైకోర్టును ఆశ్రయించడంతో అవిశ్వాసం నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

## జీవన జ్యోతిర్లింగ ఆలయానికి 5 లక్షల విరాళం

జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీ జీవన జ్యోతిర్లింగ వెంచర్ నిర్వాహకులు సీకే బాబు ఆలయ కమిటీ సభ్యులకు శనివారం ఐదు లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి శంకరయ్య ఆనంద్ చారి రాజేందర్ రెడ్డి అశోక్ చారి శ్రీకాంత్ నరేష్ బ్రహ్మేందర్ గౌడ్ పుట్టి భాస్కర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పలు అబివృద్ధి పనులకూ శంకుస్థాపన చేసినా చైర్మన్ చంద్రారెడ్డి.

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ : మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి నాగారం మున్సిపల్ పరిదిలో రూ.106.50 లక్షలతో( ఒక కోటి ఆరు లక్షల యబై వెయిలు) చేపట్టిన వివిద అభివృద్ధి పనులని శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో కమిషనర్ జి.రాజేందర్ కుమార్, వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్లు సరిత చింతల అలియాస్ సాజిదా బేగం రమేష్, ఎలిజాల నాగేష్ గౌడ్, గోక కళావతి యాదగిరి, ర్యాల ప్రియాంక అనిల్, మోకు రేణుకా జగన్మోహన్ రెడ్డి, బదనాపురం శ్రీనివాస్,డి ఇ ఇ సుధర్శనం రఘు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.కార్యక్రమముల వివరములు క్ర సం అభివృద్ధి పని ప్రదేశం అంచనా రూపాయలు సాధారణ నిధులు ( రూ లక్షలలో ) నిధులు 1 అంగన్వాడీ భవనం రాంపల్లి 21.50 పట్టణ ప్రగతి 2 అదనపు తరగతి గదులు రాంపల్లి 31.50 పట్టణ ప్రగతి 3 అంగన్వాడీ భవనం రాజ్ సుఖ్ నగర్ ( వార్డ్ నెం.16) 21.50 పట్టణ ప్రగతి 4 సి సి రోడ్డు టీ చ ర్స్ కాలనీ %డ% వేంకటేశ్వర కాలనీ ( వార్డ్ నెం. 11 %డ% 12) 32.00 15వ ఆర్థిక సంఘం







## ఐదు క్వారీల మూసివేతకు ఉత్తర్వులు జారీ




జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:నిబంధనలు ఉల్లంఘిస్తూ, ప్రజల ఆరోగ్యాలను హరిస్తున్న కంకర క్రషర్లపై జిన్నారం రెవెన్యూ అధికారులు శనివారం చర్యలు చేపట్టారు. పర్యావరణానికి తూట్లు పొడుస్తున్న 5 క్వారీల మూసివేతకు ఉత్తర్వులు ఇచ్చిన అధికారులు, జిన్నారం మండలానికి చెందిన 8 కంకర క్వారీలకు నోటీసులు ఇచ్చారు. అధికారుల చర్యతో మిగతా కంకర క్రషర్ల యజమానుల్లో భయం మొదలైంది. మండలంలో మొత్తం 41 క్వారీలు ఉన్నాయి.

## సమ్మక్క సారలమ్మ దేవాలయని దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) :మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయాని శనివారం ఉదయం అమ్మవార్లను గద్దెల వద్ద దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించి తులాభారం ద్వారా 80 కేజీల బంగారాన్ని(బెల్లం) అమ్మవారికి సమర్పించరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం దర్శించుకోవడం సంతోషంగా ఉందని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కాట్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, దొడ్ల వెంకటేష్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ మామిడాల రవీందర్రెడ్డి, మహేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెన్నార్ కాలేజ్ ఫార్మసీ విద్యార్థుల వార్షిక ఉత్సవ దినోత్సవం

వాస్తవ తెలంగాణ సంగారెడ్డి న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :ఎమ్మెన్నార్ కాలేజ్ ఫార్మసీ విద్యార్థుల వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా ఎం ఎస్ రాజు హాజరయ్యారు. ప్రిన్సిపాల్ అలగర స్వామి మాట్లాడుతూ ఆటలు మరియు అవేర్నెస్ ప్రొఫెషన్ కండక్ట్ చేసినాము విద్యార్థుల నాణ్యమైన విద్య బోధన అందిస్తున్నామని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రవివర్మ మాట్లాడుతూ ఎంఎన్ఆర్ కాలేజీలో చిన్న స్కూల్ స్థాయి నుంచి పెద్ద కాలేజీ అయి ప్రస్తాము యూనివర్సిటీగా మారబోతుందని ఆయన కొనియాడారు. అలాగే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి ప్రపోషన్లో ఉన్న హార్డ్ వర్క్ చేసినట్లయితే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని చెప్పారు విద్యార్థులకు కృషి పట్టుదల ఉండాలని తెలిపారు ఇలాంటి




విద్యార్థులు పై చదువులకు మంచిగా అర్హత సాధిస్తారని తెలిపారు. ముఖ్య అతిథులుగా చైర్మన్ ఎం.ఎస్ రాజు బార్ పని గోపీనాథ్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) : కూకట్ పల్లి పాపారాయుడు నగర్ లో శనివారం శ్రీ సంజీవని ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవంలో శ్రీ సంజీవని ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానంమేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతా రామచంద్రస్వామి వార్ల కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పట్టపగలే దొంగలు హల్‌చల్

వరంగల్ నగరంలో పట్టపగలే దొంగలు బీభత్సం సృష్టించారు. కొత్తవాడ బ్యాంక్‌కాలనీలోని సాంబారి రాజశేఖర్ ఇటీవల సింగపూర్ కు వెళ్లారు.ఇదే ఇంట్లో కిరాయికి ఉంటున్న గంగుల సంతోష్ కూడా మేడారం జాతరకు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు.ఇదే అదనుగా తీసుకున్న దొంగలు వీరంగం సృష్టించారు. తాళం వేసి ఉండడాన్ని గుర్తించిన దొంగలు తాళం పగులగొట్టి లోపలికి చొరబడ్డారు. బీరువా తాళం తీసి ఇంట్లో అణువణువు వెతికారు. రాజశేఖర్ ఇంట్లో రెండు తులాల బంగారం, 1.25 కిలోల వెండి ఆభరణాలు అపహరించినట్లు తెలిపారు.వాటి విలువ రూ. 2లక్షల 17 వేలు ఉంటుందని బాధితులు తెలిపినట్లు తెలుస్తోంది. అలాగే కిరాయికి ఉంటున్న సంతోష్ ఇంట్లో ఏమీ దొరకకపోవడంతో వస్తువులన్నీ చిందరవందరగా పడేసినట్లు కనిపిస్తున్నాయి.ఇట్టి విషయాన్ని స్థానికులు గమనించి, కేకలు వేయడంతో దొంగలు ఉడాయించారని చెబుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు మట్టెవాడ సీఐ గోపి తెలిపారు. మేడారం జాతర నేపథ్యంలో పలువురు కుటుంబ సమేతంగా ఇళ్లకు తాళం వేసి వెళ్తున్నారు.ఈ క్రమంలో దొంగలు



తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసి చోరీలకు పాల్పడుతున్నట్లు అనుమానిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. తమ ఏరియాల్లో కొత్తవారు లేదా అనుమానితులు ఎవరు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు

## కాలనీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం



వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్,(జిహెచ్ఎంసి):–మల్కాజ్ గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ సామాల లక్ష్మీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు వారి కాలనీ సమస్యలు సీసీ రోడ్డు, డ్రైనేజీ,సిసి కెమెరాలు ఏర్పాటు సమస్యలను పరిష్కరించాలని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.అందుకుగాను ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో సామాల లక్ష్మీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్,జీ కే హనుమంత్ రావు,ప్రసాద్ , రాకేష్ కుమార్,మల్లేష్ యాదవ్,నామదాసు, తిరుపతిరావు,ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

## లింగాపూర్ లో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి 70 వ వార్షికోత్సవం

నర్సాపూర్,వాస్తవ తెలంగాణ : నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ గండబేరుండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి 70వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ గండబేరుండ స్వామి 70 వార్షికోత్సవం సందర్భంగా నూతన గా నిర్మించిన కళ్యాణ మండపమును ప్రారంభించారు. ఈ సందర్భంగా కళ్యాణ మండప నిర్మాణ దాత చెంది శోభారాణి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, పురాతనమైన స్వయంభుగా వెలిసిన శ్రీ గండభేరుండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద వివాహ వేడుకలు పూజాధి కార్యక్రమాలు నిర్వహించడానికి స్వచ్ఛందంగా కళ్యాణమండపం నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఆ భగవంతుడి కృపతోనే నాకు ఈ కళ్యాణ మంటప నిర్మాణం చేపట్టే పుణ్యఫలం దక్కిందని చెంది శోభారాణి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ కళ్యాణ మండపం నిర్మాణం అనంతరం పేద ప్రజలు, సమీప గ్రామస్తులు వివాహాది కార్యక్రమాలు, శుభకార్యాలు



చేసుకోవడానికి వీలుగా ఈ మండపం నిర్మించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి, ప్రముఖులు, సమీప గ్రామస్తులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

## ఆర్మూర్ లో ఎంవిఐ ఆఫీస్ యూనిట్ ను సందర్శించిన -జిల్లా రవాణా అధికారి ఉమామహేశ్వరరావు

ఆర్మూర్ ఫిబ్రవరి 24 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇటీవల బదిలీపై నిజామాబాద్ వచ్చిన జిల్లా రవాణా అధికారి ఉమామహేశ్వరరావు ఆర్మూర్ లో ఎంవిఐ యూనిట్ ఆఫీస్ ను సందర్శించి మామిడిపల్లి క్రాస్ రోడ్స్ వద్ద జరిగిన ప్రమాదం యొక్క వివరాలు తెలుసుకున్నారు. శాఖా పరమైన దర్యాప్తుతో పాటు ఆర్మూర్ డివిజన్ పరిధిలో ఫిట్నెస్, టాక్స్, లైసెన్స్ మరియు ఇన్సూరెన్స్ లేని వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వాహనదారులు అందరూ కూడా తమ తమ వాహనాల పత్రాలను సరిచూసుకొని ఏవైనా లోపాలున్నట్లయితే సరి చేసుకోవాలని లేని పక్షంలో, వాహనాలను సీజ్ చేసి శాఖా పరమైన చర్యల తో పాటు జరిమానా విధించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ యూనిట్ ఆఫీస్ ఎంవిఐ వివేకానంద రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది



## బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో పౌర్ణమి రోజున అఖండ దీపం ప్రారంభం



వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్, (జిహెచ్ఎంసి):–అల్వాల్ సర్కిల్ పరిధిలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో పౌర్ణమి రోజున అఖండ దీపం ను ప్రారంభించిన ఆలయ వంశపారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైన్సార్ మరియు ఆలయ సిబ్బంది ప్రతిరోజు భక్తులు అఖండ దీపం లో నూనెను పోసి ఎప్పుడు వెలిగే విధంగా చూసుకోవాలని ఆయన తెలియపరిచారు. తదనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రఘుపంతులు, సురేందర్ రెడ్డి,శివ,రామకృష్ణ, రామచంద్రరావు,రామారావు, రామ్,నరేష్,భక్తులు తదితరులు

# టిడిపి జనసేన కూటమి అభ్యర్థులు తొలి జాబితా

విజయవాడ(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :ఏపీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో టీడీపీ-జనసేన కూటమి తొలి జాబితా అభ్యర్థులను ప్రకటించింది. బీజేపీ ఊసు లేకుండానే.. 118 స్థానాలకు ఇరు పార్టీలు పోటీ చేయనున్నట్లు ప్రకటించారు . శనివారం ఉదయం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో కలిసి ఈ ప్రకటన చేశారు.

పొత్తులో భాగంగా.. జనసేనకు 24 అసెంబ్లీ స్థానాలు, మూడు లోక్‌సభ స్థానాలు కేటాయించినట్లు చంద్రబాబు ప్రకటించారు. అలాగే టీడీపీ తరపున 94 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను చంద్రబాబు విడుదల చేశారు. అయితే జనసేన తరపున 24 సెగ్మెంట్లకుగానూ కేవలం ఐదు స్థానాలకు మాత్రం ఇవాళ అభ్యర్థుల్ని ప్రకటించారు పవన్.

ఇక బీజేపీ ప్రస్తావన రాగా.. ఇరువురూ తలో మాట చెప్పడం గమనార్హం. మా పొత్తుకు బీజేపీ శుభాసీస్సులు ఉన్నాయని పవన్ కల్యాణ్ పేర్కొనగా.. "ప్రస్తుతానికి టీడీపీ-జనసేన పొత్తు ఖరారు అయ్యింది. పవన్ కల్యాణ్ చెప్పినట్లు బీజేపీ కలిసి వస్తే.. అప్పుడు వారితో పొత్తు గురించి ఆలోచిస్తాం. ఇప్పటికైతే టీడీపీ జనసేన పొత్తుకు సంబంధించిన అభ్యర్థుల్ని ఖరారు చేస్తున్నాం" అని చంద్రబాబు పేర్కొనడం గమనార్హం.

సీనియర్లకు హ్యాండిచ్చిన చంద్రబాబు..

తొలి జాబితా సందర్భంగా చంద్రబాబు.. టీడీపీ సీనియర్లకు షాకిచ్చాడు. టీడీపీ ఆవిర్భావం నుంచి ఉన్న బుచ్చయ్యచౌదరి, కళా వెంకట్రావుకి హ్యాండిచ్చాడు. అటు గంటా శ్రీనివాసరావుకు కూడా జాబితాలో చోటు దక్కకపోవడం గమనార్హం.

చంద్రబాబు ప్రకటించిన టీడీపీ అభ్యర్థులు వీరే

టీడీపీ అభ్యర్థులు వీరే..

ఇచ్ఛాపురం- బెందాళం అశోక్
టెక్కలి-అచ్చెన్నాయుడు
ఆమదాలవలస-కూన రవికుమార్
రాజాం-కోండ్రు మురళి
కురుపాం - తొయ్యక జగదీశ్వరి
పార్వతీపురం - విజయ్ బోనెల
సాలూరు - గుమ్మడి సంధ్యారాణి
బొబ్బిలి-ఆర్‌ఎస్‌వీకేకే రంగారావు(బేబీ నాయన)
గజపతినగరం - కొండపల్లి శ్రీనివాస్
విజయనగరం - అదితి గజపతిరాజు
విశాఖ ఈస్ట్ - వెలగపూడి రామకృష్ణబాబు
విశాఖ వెస్ట్ - పీజీవీఆర్ నాయుడు
అరకు - సియ్యారి దొన్ను దొర
పాయకరావుపేట - వంగలపూడి అనిత
నర్సీపట్నం - చింతకాయల అయ్యన్నపాత్రుడు
తుని-యనమల దివ్య
పెద్దాపురం - ని వ ు ్మ కా య ్ ు ల చినరాజప్ప
అనపర్తి - నల్లిమిల్లి రామకృష్ణ రెడ్డి
ముమ్మిడివరం - దాట్ల సుబ్బరాజు
పి.గన్నవరం - రాజేశ్ కుమార్
కొత్తపేట - బండారు సత్యానంద రావు
మండపేట - జోగేశ్వరరావు
రాజమండ్రి సిటీ - ఆదిరెడ్డి వాసు
జగ్గంపేట - జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ)
ఆచంట - పితాని సత్యనారాయణ
పాలకొల్లు - నిమ్మల రామానాయుడు
ఉండి - మంతెన రామరాజు
తణుకు - అరిమిల్లి రాధాకృష్ణ
ఏలూరు - బాదెటి రాధాకృష్ణ
చింతలపూడి - సోంగ రోషన్
తిరువూరు - కొలికపూడి శ్రీనివాస్
నూజివీడు - కొలుసు పార్థసారథి
గన్నవరం - యార్లగడ్డ వెంకట్రావు
గుడివాడ - వెనిగండ్ల రాము
పెడన - కాగిత కృష్ణ ప్రసాద్
మచిలీపట్నం - కొల్లు రవీంద్ర
పామర్రు - వర్ల కుమార రాజ
విజయవాడ సెంట్రల్ - బొండ ఉమ
విజయవాడ ఈస్ట్ - గద్దె రామ్మోహన రావు
నందిగామ - తంగిరాల సౌమ్య
జగ్గయ్యపేట - శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య
తాడికొండ - తెనాలి శ్రవణ్ కుమార్
మంగళగిరి - నారా లోకేశ్
పొన్నూరు - ధూళిపాళ్ల నరేంద్ర
వేమూరు(ఎస్సీ) - నక్కా ఆనంద్‌బాబు
రేపల్లె - అనగాని సత్యప్రసాద్
బాపట్ల - వి.నరేంద్ర వర్మ
ప్రత్తిపాడు(ఎస్సీ) - బూర్ల రామాంజినేయులు
చిలకలూరిపేట - ప్రత్తిపాటి పుల్లారావు
సత్తెనపల్లి - కన్నా లక్ష్మినారాయణ
వినుకొండ - జీవీ ఆంజనేయులు
మాచర్ల - జూలకంటి బ్రహ్మానందరెడ్డి
యర్రగొండపాలెం (ఎస్సీ) - గూడూరి ఎరిక్సన్ బాబు
పర్చూరు - ఏలూరి సాంబశివరావు
అద్దంకి - గొట్టిపాటి రవికుమార్
సంతనూతలపాడు (ఎస్సీ) - బొమ్మాజి నిరంజన్ విజయ్‌కుమార్
ఒంగోలు - దామచర్ల జనార్దనరావు
కొండపి - డోలా బాల వీరాంజనేయస్వామి
కనిగిరి - ముక్కు ఉగ్రనరసింహారెడ్డి
కావలి - కావ్య కృష్ణారెడ్డి
నెల్లూరు సిటీ - పి. నారాయణ




నెల్లూరు రూరల్ - కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి
గూడూరు (ఎస్సీ) - పాశం సునీల్‌కుమార్
సూళ్లూరుపేట (ఎస్సీ) - నెలవేల విజయశ్రీ
ఉదయగిరి - కాకర్ల సురేశ్
కడప - మాధవిరెడ్డి
రాయచోటి - మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
పులివెందుల- మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి
మైదుకూరు - పుట్టా సుధాకర్ యాదవ్
ఆళ్లగడ్డ - భూమా అఖిలప్రియ
శ్రీశైలం - బుడ్డా రాజశేఖర్‌రెడ్డి
కర్నూలు - టీజీ భరత్
పాణ్యం - గౌరు చరితా రెడ్డి
నంద్యాల - ఎన్‌ఎండీ ఫరూక్
బనగానపల్లి - బీసీ జనార్దనరెడ్డి
డోన్ - కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి
పత్తికొండ - కేఈ శ్యాంబాబు
కోడుమూరు - బొగ్గుల దస్తగిరి
రాయదుర్గం - కాలవ శ్రీనివాసులు
ఉరవకొండ - కేశవ్
తాడిపత్రి - జేసీ అస్మిత్ రెడ్డి
శింగనమల (ఎస్సీ) - బండారు శ్రావణి శ్రీ
కల్యాణదుర్గం - అమిలినేని సురేంద్రబాబు
రాప్తాడు - పరిటాల సునీత
మడకశిర (ఎస్సీ) - ఎం.ఈ. సునీల్‌కుమార్
హిందూపురం - నందమూరి బాలకృష్ణ
పెనుకొండ - సవిత
తంబళ్లపల్లె - జయచంద్రారెడ్డి
పీలేరు - నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి
నగరి - గాలి భానుప్రకాశ్
గంగాధర నెల్లూరు (ఎస్సీ) - డాక్టర్ వీఎం. థామస్
చిత్తూరు - గురజాల జగన్మోహన్
పలమనేరు - ఎన్.అమర్‌నాథ్‌రెడ్డి
కుప్పం - నారా చంద్రబాబు నాయుడు

ఐదు స్థానాలకు జనసేన అభ్యర్థులు వీరే

కాకినాడ రూరల్.. నానాజీ,
నెల్లిమర్ల.. లోకం మాధవి
తెనాలి.. నాదెండ్ల మనోహర్
అనకాపల్లి.. కొణతాల రామకృష్ణ.
రాజానగరం.. రామకృష్ణుడు

# ఆదివాసీలు గుండెల్లో గుడి కట్టుకొని పూజిస్తున్న వీరవనితలు సమ్మక్క సారలమ్మలు



ఆదివాసీల పోరు గడ్డ మేడారం. ఆదివాసీలు తమ గుండెల్లో గుడి కట్టుకొని పూజిస్తున్న వీరవనితలు సమ్మక్క సారలమ్మలు. కప్పం కట్టబోమన్న ప్రతివారికీ ఒక జ్ఞాపకం. ఆదివాసీ స్వయంపాలన కోసం తమ ప్రాణాలను త్యజించి మరణం తరువాత కూడా జనం గుండెల్లో బతకవచ్చు అని నిరూపించిన వీరవనితలు ఈ సమ్మక్క సారలమ్మలు. 12వ శతాబ్దంలో కాకతీయుల రాజ్య పాలన కొనసాగుతున్న కాలం అది. కాకతీయులకు సామంత రాజులుగా ఉన్న రాజులు మేడారం అడవి బిడ్డలు. కరువొచ్చి పన్నులు కట్టలేమని చెప్పినందుకు సైన్యాన్ని పంపి ఆదివాసులను చిత్రహింసల పాలు చేశారు. ఎదిరించిన వారిని మట్టుబెట్టారు. ఆ నేపథ్యంలోనే సమ్మక్క సారాలమ్మలు దండయాత్రకొచ్చిన సైన్యాన్ని ఎదుర్కొన్నారు. రాజరికపు ఆదిపత్యాన్ని ప్రశ్నించారు. పొద్దంతా చేసిన కష్టాన్ని రాజ్యం పేరుతో పన్నుల రూపంలో దోచుకునే తీరును నిరసించారు. కాకతీయ రాజు రుద్రదేవుడు రాజ్యకాంక్షతో మేడారంపై దండెత్తాడు. వీరి మధ్య జరిగిన భీకరపోరులో పగిడిద్దరాజు, సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజులు వీరమరణం చెందారు. జంపన్న సంపెంగ వాగులో దూకి చనిపోయాడు. సమ్మక్క వీరోచిత పోరాటం ధాటికి తట్టుకోలేని శత్రువులు వెనక నుండి బల్లెంతో పొడిచారు. తీవ్రగాయాలతో శత్రువులను హతమారుస్తూ మేడారానికి తూర్పు దిశగా చిలకలగుట్ట వైపు సాగుతు సమ్మక్క అదృశ్యం అయింది. సమ్మక్క కుటుంబం అంతా స్వయం పాలన కోసం అమరులు అయ్యారు. ఆనాటి నుంచి తమ హక్కుల కోసం, స్వయం పాలన కోసం ప్రాణత్యాగం చేసిన వారి జ్ఞాపకార్థం ప్రతి రెండు సంవత్సరాలకొక్కసారి ఆదివాసీలు ఈ అమరులను కొలుస్తున్నారు. శతాబ్దాలు గడుస్తున్నా సమ్మక్క సారలమ్మలను మరువలేక వారిని దైవాలుగా కొలుస్తున్నారు. విగ్రహారాధన లేని అరుదైన జాతర ఆదివాసీలు ఆదివాసేతరులు కోట్లలాదిగా తరలివచ్చే ఈ మేడారం జాతరలో విగ్రహరాదన ఉండదు. ఈ జాతర మాతృస్వామ్య వ్యవస్థకు ప్రతిరూపంగా ఉంటుంది. ఎలాంటి బ్రాహ్మణీయతా లేని, ఆదిపత్య ఆరాటం లేని జాతర ఇది ఈ జాతర కేవలం ప్రకృతి ఆరాధన పసుపు కుంకుమల జాతర తప్ప మరే ఇతర ఆచారాలు లేని మేడారం జాతర. ఈ జాతరకు దేశ నలుమూలల కోట్ల సంఖ్యలో ఆదివాసీలు తరలి వస్తారు. వనదేవతలను దర్శించుకుంటారు. 1967లో ప్రభుత్వం ఈ జాతరనూ తన ఆధీనంలోకి తీసుకుంది. మరోవైపు సమ్మక్క, సారలమ్మలను దేవుళ్లుగా ప్రచారం చేస్తూ, వీరిని సంఘ్ పరివార్ భావజాలంలోకి పరివర్తన చేస్తున్నారు. మేడారాన్ని ఒక వ్యాపార కేంద్రంగా చేసి ఆదివాసీలను మేడారంకూ దూరం చేస్తున్నారు. మేడారంకు అంతర్జాతీయ ఖ్యాతి రానుండటంతో జాతరపై కార్పొరేట్ కన్ను పడింది. కమర్షియల్ తో రంగులు అందడానికి రంగం సిద్ధం



చేస్తున్నారు. ముఖ్యంగా వీరనారీమణుల్ని 'దేవతలుగా' ప్రచారం చేయడంతో ప్రజల్ని అంధవిశ్వాసాల్లో ముంచి ఎదగకుండా చేస్తున్నారు. దేశవ్యాప్తంగా వైదిక మతం ఆదివాసీ, గిరిజన, జానపద సంస్కృతులను ధ్వంసం చేస్తుందనడానికి ఇదొక మంచి ఉదాహరణ! వీరనారుల సంస్కృతికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్టు కాకుండా, ఆనందోత్సాహాలతో పండగ చేసుకుంటున్నారు. వారిని కేవలం దేవతలుగా, దేవుళ్లుగా, ఉత్సవ విగ్రహాలుగా మార్చేస్తున్నారు. మేడారం జాతరను కాపాడుకుందాంగిరిజనేతర సామ్రాజ్యవాదం నేడు జాతర సంపదను దోచుకోవాలని తహతహలాడుతున్నది. అందుకు ట్రస్ట్ బోర్డును ముందు పెట్టి పావులు కదుపుతున్నది. ఆదివాసీలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరిపే మేడారం జాతరను కబ్జా చేయాలని గిరిజనేతర శక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ఆదివాసీల రిజర్వేషన్‌లో పాటుగా ఆదివాసీల సంస్కృతిని సైతం కబళించాలనే కుట్రలకు తెరలేపుతున్నారు. ఈ కుట్రలకు వ్యతిరేకంగా, కాకతీయులపై కత్తులు దూసి కదనరంగంలో అమరులైనా సమ్మక్క సారలమ్మ విప్లవ పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకుని గిరిజనేతర సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి. మేడారం జాతరను కాపాడుకోవాలి. మేడారం జాతరపై పాలకుల ఆధిపత్య ధోరణికి వ్యతిరేకంగా పోరాడాలి.

# యుద్ధ భూములులో బాపట్ల రాజకీయలు వేడెక్కిన వాతావరణం

**అయోమయంలో పడ్డ బాపట్ల రాజకీయ నాయకులు ,ప్రజలు.**
**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎవరికి సీటు దక్కనుంది.**
**ఎవరికి ఓటెయ్యాలి సందేహంలో ప్రజలు.**
**టిడిపి నుండి వేగేశన నరేంద్ర వర్మ కు బాపట్ల టిక్కెట్ దక్కింది.**
**ఆల్ తెలుగు ప్రజా పార్టీ బాపట్ల ప్రజలు గెలిపించుకుంటారా.**

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :బాపట్ల జిల్లా బాపట్ల టౌన్ బాపట్ల నియోజకవర్గంలో ముఖ్యంగా రెండు పార్టీలు పోటీలో ఉన్నాయి ఇప్పుడు కొత్తగా వెలుగులోకి వచ్చిన మూడవ పార్టీ ఆల్ తెలుగు ప్రజా పార్టీ పోటీ సిద్ధం అంటుంది అంటే ఇప్పుడు బాపట్ల నియోజకవర్గంలో ప్రధానంగా మూడు పార్టీలు పోటీలో ఉన్నాయి. (1) అధికార పార్టీ స్థానిక ఎమ్మెల్యే కోన రఘుపతి గత రెండుసార్లు ఎమ్మెల్యేగా ఇక్కడ గెలిచి ఉన్నాడు. వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బాపట్ల ఎమ్మెల్యే టికెట్ ఎవరికీ ఇవ్వాలో ఎప్పటికి కూడా సరైన క్లారిటీ లేదు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంతకుముందున్న ఎమ్మెల్యే మార్చి వేరొక నియోజకవర్గాలకు వేస్తుంది ఇలా మార్చడం వల్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారం రావాలని చూస్తుంది ఒకచోట గెలిచి అభివృద్ధి చేయలేక నాయకులు మరొక నియోజకవర్గంలో ఇలా అభివృద్ధి చేస్తారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి నియోజకవర్గంలో తమ అభ్యర్థులను మార్చి పోటీ చేయబోతుంది. అదే ప్రక్రియ బాపట్ల జరుగుతుందని బాపట్ల స్థానిక ఎమ్మెల్యే కోన రఘుపతి అయోమయంలో పడ్డాడు. ప్రతి మీటింగ్ లో టికెట్ నాకే అని కోన రఘుపతి చెప్పటం జరుగుతుంది. స్థానిక ఎమ్మెల్యేగా కోన రఘుపతి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రజల మన్నన పొందలేకపోయారు. ఇదొక ఎత్తు అయితే మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, కోన రఘుపతి పై అవినీతి ఆరోపణలు చేసినారు. కోన రఘుపతి తన అనుచరులు చేత ఇసుక మాఫియా, గంజాయి, సారా, డ్రగ్స్, బాపట్ల రిజిస్టర్ ఆఫీస్ లో జరుగుతున్న అధిక రిజిస్టర్ చార్జీలు వసూలు చేయించడం






మొదలగు అవినీతి కార్యకలాపాలు జరిగిస్తున్నారని కోన ఎమ్మెల్యే పై ఆరోపించడం జరిగింది అదేవిధంగా బాపట్లను నిలువుగా దోచుకున్న తిన్న అవినీతి తిమింగలం రఘుపతి పై ఆరోపించారు, బాపట్ల చరిత్రలో ఎంత అవినీతి ఎమ్మెల్యే ఎప్పుడు చూడలేదు అని అన్నాను అన్నం సతీష్ ప్రభాకర్. దీనిపై ఎమ్మెల్యే కోన రఘుపతి వివరణ ఇవ్వలేదు. బాపట్ల నియోజకవర్గం వైసీపీ నాయకుల్లో కోన రఘుపతి పై కొంత వ్యతిరేకత వచ్చిందని వైసిపి స్థానిక నాయకులులో చర్చ జరుగుతుంది. ఇదే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరొక అభ్యర్థి పోటీలో ఉన్న గాదె వెంకట రెడ్డి కుమారుడు గాదె మధుసూదన్ రెడ్డి కి బాపట్ల టికెట్ ఇవ్వాలని స్థానిక వైసిపి నాయకులు కోరుతున్నాను. గాదె వెంకట రెడ్డి గురించి చెప్పాలంటే బాపట్ల నియోజకవర్గం లో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మంత్రిగా చేసిన అనుభవం ఉన్నది. ఆయన కుమారుడకు వైసీపీ తరుపున బాపట్ల ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నాను బాపట్లలో రెడ్డి వర్గం సంబంధించిన వైసిపి నాయకులు గాదె మధుసూదన్ రెడ్డి టిక్కెట్ ఇవ్వాలని కోరుతున్నారు

(2) టిడిపి మరియు జనసేన పార్టీల తరపున ఇద్దరు అభ్యర్థులు పోటీలో ఉన్నారు ఇద్దరు స్థానికులే టిడిపి నుండి వేగేశన నరేంద్ర వర్మ గత ఐదు సంవత్సరాల నుండి బాపట్ల నియోజకవర్గంలో టిడిపి తరపున ఏ కార్యక్రమమైనా నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్తున్నారు అవినీతి లంచ్ పొండితనం లేకుండా పాలన అందిస్తాను నాకు అవకాశం ఇవ్వండి బాపట్ల నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటాను అని ప్రతి ఇంటికి ప్రతి గడపకి టిడిపి పార్టీని ప్రజల వద్దకు తీసుకెళ్లారు వర్మ గురించి చెప్పాలంటే వ్యాపార రంగంలో ఉత్తమ ప్రతిపాద పారిశ్రామిక వేతగా ఎదిగి , రాజకీయ రంగంలో కూడా ఎంతో సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్నారు. నరేంద్ర వర్మ కి ఐదు సంవత్సరాల ఎన్నో కష్టాలు ఎన్నో కన్నీళ్లు పెట్టిన బాపట్ల నియోజకవర్గ ప్రజలకు నేనున్నాను అని భరోసా ఇచ్చి కష్టాల్లో ఉన్న అనేక కుటుంబాలకు తన వంతు చేయగలిగినంత సహాయం చేశారు చేస్తూనే ఉన్నాడు. ఐదు సంవత్సరాల నుంచి తెలుగుదేశం పార్టీలో ఉంటూ తెలుగుదేశం పార్టీ స్ఫూర్తిలను ప్రజలకు చేరవేస్తున్న నరేంద్ర వర్మ. టిడిపి నుంచి బాపట్ల ఎమ్మెల్యే టిక్కెట్ కు మరొక అభ్యర్థి పులుగు మధుసూదన్ రెడ్డి పోటీలో ఉన్నారు. పునుగు మధుసూదన్ రెడ్డి అధిష్టానం నాకు మాట ఇచ్చింది నాకే ఎమ్మెల్యే టిక్కెట్ దక్కుతుందని అన్నారు .బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శ్రీమన్నారాయణ బాపట్ల నియోజకవర్గం టిడిపి, జనసేన తరపున బాపట్ల ఎమ్మెల్యే టిక్కెట్ కోరుతున్నారు. ఇది ఇలా ఉంటే టిడిపి, జనసేన మరియు బిజెపి పొత్తుపై క్లారిటీ రాలేదు ఈ మూడు పార్టీలు పొత్తు భాగంలో మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ కూడా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే టిక్కెటు కోరుతున్నారు. బిజెపితో పొత్తు క్లారిటీ రాకపోవడంతో టిడిపి అధిష్టానం బాపట్ల టిక్కెట్ వేగేశన నరేంద్ర వర్మ కేటాయించారు.(3) స్నేహ క్లబ్ ద్వారా ఎన్నో సేవలు గత ఇరవై సంవత్సరాలుగా అందిస్తునా.ఆల్ తెలుగు ప్రజా పార్టీ వ్యవస్థాపకులు కటికల శివ భాగ్యరావు నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపి ప్రతి ఒక్క పేదవారిని లక్షాధికారులను చేయడమే తమ ఎజెండా ఆల్ తెలుగు ప్రజా పార్టీ అధినేత కటికల శివభాగ్యారావు. రైతులు, చేతి వృత్తుల వారు తయారు చేసిన ప్రొడక్ట్ లను ప్రభుత్వమే కొనుగోలు చేసే లాగ చూస్తామని, వ్యవసాయానికి సంబంధించిన ట్రెయినింగ్ తీసుకునే వారికి పూర్తిగా శిక్షణ ఇవ్వాలని, వారికి పూర్తి నైపుణ్యం కలవారిగా తీర్చి దిద్దుతామని, ప్రభుత్వ కాంట్రాక్టు వ్యవస్థను క్రమబద్ధీకరణ చేస్తామని ప్రభుత్వమే ఎలక్ట్రిసియన్ ,ఫిట్టర్,వెల్డర్ అలాంటి వారికి శిక్షణ ఇచ్చి వారికి కాంట్రాక్టులు ఇచ్చేలా చూస్తామని అంటున్నారు ఎందుకంటే డబ్బు ఉన్న వాళ్లకు కాంట్రాక్ట్ లు వస్తున్నాయని, అలా కాకుండా చిన్న వాళ్లకు కూడా కాంట్రాక్టు లు అందేలా చూస్తామని.డిగ్రీ చదివిన ప్రతి ఒక్కరికి కాంట్రాక్టు చేసుకునేలా అవకాశం కల్పిస్తామని అంతే



కాకుండా ఎవరైనా విదేశాలకు వెళ్లాలని అనుకుంటే వారి కోసం ప్రభుత్వమే పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులు అయ్యేలా చేసి విదేశాలకు వెళ్లి ఉద్యోగాలు చేసుకునేలా చేస్తామని, విదేశాలలో ఉద్యోగాలు ఇచ్చే సంస్థలు మంచివా కాదా అని పరిశీలించి పంపడం చేస్తాము రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉండకూడదని,నిరుద్యోగ యువత కోసం పని చేసే విధంగా ఉండేలా చర్యలు తీసుకుంటాము



నిరుద్యోగుల కోసం ప్రత్యేక వసతి కల్పించి ,వారు దీనిలో నిష్ణాతులో వాటిలో తర్ఫీదు ఇచ్చి ప్రభుత్వమే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తామని అన్నారు.జాబ్ క్యాలెండర్ అవసరం లేదని, పని చేసే ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాము. రాష్ట్రంలో ప్రతి నెలా కొంత మంది ఉద్యోగులు పదవి విరమణ పొందుతున్నారని, ఆ ఉద్యోగాలు ఏమైపోతున్నాయని ప్రభుత్వాన్ని నిలదీస్తాము. బాపట్ల జిల్లాలో మా స్నేహ క్లబ్ ద్వారా ఎన్నో సేవలు గత ఇరవై సంవత్సరాలుగా అందిస్తున్నామని,రానున్న కాలంలో కూడా డిఎస్సీ, సచివాల ఉద్యోగాలకు,ఇతర ఉద్యోగాలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఒక్కసారి మా ఆల్ తెలుగు ప్రజా పార్టీకి అవకాశం కల్పిస్తే బిసి ని ముఖ్యమంత్రిని చేస్తామని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగము అనే పదం లేకుండా చేస్తాను అంటున్నారు. ఆల్ తెలుగు ప్రజా పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరడంతో బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను కటికల శివభాగ్యారావు .

## పెర్కిట్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రతిభ పరీక్ష

ఆర్మూర్ ఫిబ్రవరి 24, వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ మండలం జడ్పీహెచ్ఎస్ పెర్కిట్ ఉన్నత పాఠశాలలో శనివారము రాష్ట్రస్థాయి సైన్స్ ప్రతిభ పరీక్షలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడుతూ నేటి సమాజంలో సైన్స్ యొక్క ప్రాధాన్యతను వివరించడం జరిగింది. మనం ఈరోజు అనుభవిస్తున్న ప్రతి సాంకేతికత ఎందరో శాస్త్రవేత్తల కృషి ఫలితమే అని అన్నారు. విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించాలని ఆశీస్సులు అందించారు. ఈ పోటీలలో రాజేశ్వరి జెడ్పిహెచ్ఎస్ రావుట్ల, రితేష్ జడ్పిహెచ్ఎస్ వేల్పూర్, తపస్వి టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ పోచంపాడు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ పి ఎస్ టి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివ ప్రసాద్ , పసుపుల రఘునాథ్ , బయో సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవర్ధన్ , రాష్ట్ర సభ్యులు శ్రీ ఎంవీఆర్ చారి , డిస్టిక్ సైన్స్ అధికారి గంగా



కిషన్ , డివిజన్ అధ్యక్షులు గంగాధర్ , ఫోరం సలహాదారులు డాక్టర్ పోచన్న , వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ ఫోరం తరపున బహుమతులను అందించడం జరిగింది.

## శ్రీ భానుపురి సేవా బృందం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 24 ( వాస్తవ తెలంగాణ న్యూస్ ) శ్రీ భానుపురి సేవా బృందం ఆధ్వర్యంలో 44వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి %డ% శ్రీ కక్కిరేణి కవిత శ్రీనివాస్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని ఇన్ పేషెంట్ల సహాయకులకు 250 మందికి అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సూర్యాపేట చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి వైద్యం నిమిత్తం వచ్చే పేదవారికి అన్నం పెట్టడం చాలా సంతోషించే విషయం. కక్కిరేణి శ్రీనివాస్ తమ పెళ్లిరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని జరిపించారు వారికి లిశ్రీ భానుపురి సేవా బృందం సభ్యులు శ్రీరంగం రాము, జూలకంటి నాగరాజు,



యామా సంతోష్ గార్లు పెళ్లిరోజు శుభాకాంక్షలు మరియు ధన్యవాదాలు తెలిపారు.

## స్ట్రాబెర్రీ గోల్డెన్ బెర్రీ పంటలను సందర్శించిన వ్యవసాయ అధికారి ఏడిఏ విజయచంద్ర మరియు ఏవో వాణి

కూసుమంచి వాస్తవ తెలంగాణ : కూసుమంచి మండలంలోని కేశవపురం గ్రామంలో స్ట్రాబెరీ మరియు గోల్డెన్ బెర్రీ సాగు చేస్తున్నటువంటి మందపల్లి నాగరాజు అనే రైతు వ్యవసాయ క్షేత్రాన్ని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర మరియు మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఏడీఏ విజయ్ చంద్ర స్ట్రాబెరీ సాగులో పలు విషయాలను రైతుతో చర్చించారు. ఈ సందర్భంగా రైతు నాగరాజు మాట్లాడుతూ తాను విత్తనాలను లంబసింగి నుండి తెచ్చుకున్నారని స్ట్రాబెరీ సాగు మన వాతావరణంలో కొత్త పంట కావడంతో ఏ విధంగా వస్తుందో పరిశీలించడానికి తాను షేడ్ నెట్ లో ఈ రెండు రకాల పంటలను సాగు చేస్తున్నానని తెలిపారు. స్ట్రాబెరీ మొక్క వేసిన 45 రోజుల నుండి కాపుకు వస్తుందని స్ట్రాబెరీ సాగు చాలా లాభదాయకంగా ఉందని రైతు తెలిపారు. స్ట్రాబెరీ లను నేరుగా మార్కెట్లో అమ్మ వచ్చుని లేదా స్ట్రాబెరీ లతో జామ్ తయారు చేసి



కూడా అమ్మినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రవీందర్ సాయిరాం మరియు వంశీకృష్ణ పాల్గొన్నారు.

## యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా విస్తృతస్థాయి సమావేశం

ఖమ్మం,వాస్తవ తెలంగాణ న్యూస్ : యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా విస్తృతస్థాయి సమావేశం ముస్తఫా నగర్ కొనకంచి సంజీవరావు నివాస ప్రాంగణంలో గులగట్టు ఎల్లయ్య అధ్యక్షతన (రిటైర్డ్ ఆర్డీవో ) విస్తృతస్థాయి సమావేశం జరిగింది . ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా బి,జి క్లెమెంట్ పాల్గొని మాట్లాడుతూ యూనిటీ ఆఫ్ మాల ఆవిర్భవించి అనతి కాలంలోనే ప్రజల పక్షాన పని చేసి మంచి పేరు తెచ్చుకోవడం సంతోషకరమని భవిష్యత్తు కాలములో కూడా రెట్టించిన ఉత్సాహంతో జిల్లా కమిటీ పనిచేయాలని సూచించారు . రిజిస్టరుడు సంఘంగా జిల్లాలో అత్యధిక సభ్యత్వం కలిగినఏకైక సంఘంగా యూనిటీ ఆఫ్ మాల ఉండటం గొప్ప విషయమని ప్రశంసించడం జరిగింది . మాలల అభివృద్ధి ఐక్యత ఆత్మగౌరవం ప్రధాన లక్ష్యంగా అంబేద్కర్ ఆసియా సాధనలో రాజ్యాంగ రక్షణకై ప్రతి మాల పాటుపడాలని కోరడం జరిగింది . ఈ సమావేశంలో జిల్లాస్థాయిలో 111 మంది కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు . అందులో 85 మంది కౌన్సిల్ సభ్యులుగా , మరియు 7గురు మహిళలు 19 మంది పురుషులతో యూనిటీ ఆఫ్ మాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది . ఖమ్మం జిల్లాలోని 15 మండలాల నుండి ఈ సమావేశానికి హాజరైనారు . ఈ సంఘానికి వర్కింగ్ ప్రెసిడెంట్



గా జాగటి మధు , అధ్యక్షులుగా కందుల ఉపేందర్ , జిల్లాప్రధాన కార్యదర్శిగా గుమ్మడి కనకరాజు , ట్రెజరీగా చింతల రవి లతో పాటు నలుగురు ఉపాధ్యక్షులు , నలుగురు కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులను మొత్తం 26 మందితో ఎన్ని కోవడం జరిగింది . ఈ సందర్భంగా వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులను మాలల ఐక్యత కోసం కృషి చేసినందుకు గాను సన్మానించడం జరిగింది . ఈ సమావేశం మొత్తం కూడా స్టీరింగ్ కమిటీ సభ్యులు సుఖ భోగి కోటేశ్వరరావు , మేడికొండ శౌరి , మోటపోతుల బాబురావు , చిలక బత్తిని కనకయ్య పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది .

## రామాలయ నిర్మాణాని 5 లక్షల రూపాయల చేసిన విరాళాలు అందజేసిన ఎంపీపీ శ్రీనివాస్

కూసుమంచి వాస్తవ తెలంగాణ :కూసుమంచి మండలంలోని గోరిలపాడు తండాలో నిర్మిస్తున్న రామాలయానికి అదే గ్రామానికి చెందిన కూసుమంచి మండల ఎంపిపి బానోత్ శ్రీనివాస్ నాయక్ కుటుంబ సమేతంగా రూ. 5 లక్షల విరాళం అందజేశారు. ఇందుకు సంబంధించిన మొత్తం నగదును ఒకేసారి శుక్రవారం గ్రామ పెద్దల సమక్షంలో ఆలయ నిర్మాణ కాంట్రాక్టర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బానోతు బాసు నాయక్,గుగులోత్ బాబు నాయక్,గ్రామ పెద్దలు బానోత్ బాసు నాయక్,బానోత్ నాగులు



నాయక్,బానోత్ చందా నాయక్,బానోత్ శంకర్,తేజావత్ శ్రీను,రాగు నాయక్,చిన బాబు,కిషన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## యోగా పోటీలో అత్యుత్తమ ప్రతిభ సాధించిన ఎస్బిఐ టి విద్యార్థులు

ఖమ్మం వాస్తవ తెలంగాణ: యోగా పోటీలలో పతకాలు సాధించిన యస్.బి.ఐ.టి. విద్యార్థినులు యోగ ప్రచార సమితి తెలంగాణ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా పోటీలలో యస్.బి.ఐ.టి. విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనపర్చి యోగ పతకాలు సాధించారు. ఈ పోటీలలో ఇంజనీరింగ్ విద్యార్థినులు న్యాయనిర్ణేత మరియు యోగ గురువు శ్రీ కోదండరామ్ మరియు యోగ గురువు శ్రీ బోసుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో పలు ఆసనాలు ప్రదర్శించారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ యోగా ద్వారా శరీరాన్ని స్ట్రెచుల్గా ఉంచుకోవచ్చని, మనస్సును రిలాక్స్ చేయడంతో పాటు కంటి నిండా నిద్రపోవటానికి యోగా సాయం చేస్తుంది అన్నారు. ప్రతి రోజు యోగ చేయడం ద్వారా ఎముకల ఆర్యోగ్యాన్ని పెంచుకోవడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపర్చుకోవచ్చన్నారు. యోగాలో ప్రతిభ కనపర్చిన విద్యార్థునులకు పతకాలు అందచేసారు. ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్ ఝాన్సీలక్ష్మి, కళాశాల ప్రిన్సిపల్ డా || జి. రాజ్కుమార్,



సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా || జి. ధాత్రి, వైస్ ప్రిన్సిపల్ డా౹ఎ కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా || ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా || జె. రవీంద్రబాబు, డా || యస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## జీళ్లచెరువు వేంకటేశుడి సన్నిధిలో ప్రసాద్ రెడ్డి దంపతుల పూజలు

**–108 జంటల నడుమ వైభవంగా స్వామి వారి కళ్యాణ వేడుక**

కూసుమంచి: శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని జీళ్ల చెరువు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీ లక్ష్మీ దంపతులు శనివారం హాజరయ్యారు. చెరువు స్వర్ణ ఆధ్వర్యంలో 108 జంటల నడుమ ..ప్రసాద్ రెడ్డి దంపతులు విశేష పూజలు గావించారు. అనంతరం అన్నదానం నిర్వహించగా..సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పీ పీ జూకూరి గోపాలరావు, బజ్జూరి వెంకటరెడ్డి, నాయకులు జొన్నలగడ్డ రవి, ఎండీ.హాఫీజుద్దీన్, పెంద్ర అంజయ్య, సుధాకర్ రెడ్డి, లింగా రెడ్డి, చాట్ల సత్యనారాయణ, భీష్మాచారి, దేవస్థానం చైర్మన్ వీరబాబు, నారాయణాచార్యులు పాల్గొన్నారు. సల్లంగా చూడండి..సమ్మక్క, సారక్కా. నేలకొండపల్లి మండలంలోని కోరట్ల గూడెంలో వనదేవతలు సమ్మక్క, సారక్కల గద్దెల వద్ద పొంగులేటి



ప్రసాద్ రెడ్డి, శ్రీ లక్ష్మీ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడి గుడిలో కాళీమాతకు కూడా మొక్కుకున్నారు.

## బిజెపిలో భారీగా చేరికలు




వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :దేశంలో మోడీ పాలనకు ఆకర్షితులై మహిళలు యువత బిజెపిలో చేరుతున్నట్లు బిజెపి నేషనల్ ఇన్చార్జ్ ఉమెన్స్ పాలిటిక్స్ అండ్ రీసెర్చ్ కరుణ గోపాల్ తెలిపారు. శనివారం ఓల్డ్ నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో కరుణ గోపాల్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి నేరేడ్మెట్ ప్రాంతానికి చెందిన దాదాపు 150 మంది మహిళలు యువకులు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కరుణ గోపాల్ మాట్లాడుతూ దేశంలో మోడీ పరిపాలన కు ఆకర్షితులై స్వచ్ఛందంగా మహిళలు యువకులు బిజెపి పార్టీలో చేరుతున్నారు. మళ్లీ దేశ ప్రధాని నరేంద్ర మోడీ పగ్గాలు చేపడతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ కుప్పు స్వామి, లయన్ విజయ్ కుమార్, లయన్ రాజా రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

## పంటకు చుట్టూ కరెంట్ పెడితే జైలుకే స్థానిక ఎస్ఐ వెంకట్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో రాయికోడ్ మండలం పరిధిలో ఎస్ఐ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం ఎస్ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.... మండలం పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన వ్యవసాయదారులు జొన్నలు, శనగలు, కుసుమాలు,ఏ ఇతర తమ పంటలకు గాను కరెంట్ తీగలు పెడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం ఒకవేళ ఎవరినైనా అలా పట్టుబడితే జైలుకు పంపిస్తామని ఎస్ఐ వెంకట్ సూచించారు. కరెంట్ తీగలు పెట్టడం వలన వ్యక్తులకు మరియు ఏ ఇరత జంతువులకైన ప్రమాదం పొంచి ఉంటుందని ఆయన అన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ఎస్ఐ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.




## కాంతి హైస్కూల్ లో గ్రాండ్ పేరెంట్స్ మీట్

ఆర్మూర్ ఫిబ్రవరి 24 వాస్తవ తెలంగాణ న్యూస్ :అర్మూర్ పట్టణంలోని కాంతి హై స్కూల్ లో శనివారం రోజున గ్రాండ్ పేరెంట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నానమ్మలు, తాతయ్యలు మరియు అమ్మమ్మలు పాల్గొని వారితో ఆటలాడి రకరకాల ఈవెంట్స్ లో పాల్గొని చిన్నారులను అలరించారు. ఈ సందర్భంగా వారు వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని, ఒక్కసారిగా కాలం వెనక్కి వెళ్లి వాళ్ళ బాల్యం లో గడిపినట్టుగా అనుభూతి చెందామని వారి సంతోషాన్ని వ్యక్తం చేశా–



–రు. పాఠశాల కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ గతంలో పరిస్థితుల వల్ల మనమంతా మన బాల్యాన్ని ఎక్కువగా నానమ్మ, తాతయ్య మరియు అమ్మమ్మలతో గడిపే వారిమని, ఆ సమయంలో వారు రకరకాల నీతి కథలు జానపద కథలు మనకు చెప్పి మనల్ని ఉత్తేజపరచి మనల్ని మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో వారి పాత్రను ఘనంగా పోషించారని తెలిపారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా, అమ్మమ్మ నాన్నమ్మల ప్రేమకు పిల్లలు దూరం అవుతున్నారని, విద్య–ఉద్యోగం–వ్యాపారం ఇలా రకరకాల కారణాలవల్ల వీరు వేరువేరు చోట్ల ఉండడం వల్ల గతంలో గడిపినట్టుగా, కలిసి సమయాన్ని గడపలేకపోతున్నారని, అందుకే నేటి తరం పిల్లలకు అమ్మమ్మ నానమ్మ మరియు



తాతయ్యల ప్రాముఖ్యత తెలియజేయడానికి, కుటుంబ వ్యవస్థ పైన గౌరవాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. కుటుంబ వ్యవస్థ పైన నమ్మకం మరియు గౌరవం కలిగేలా చేస్తేనే రేపు ఈ పిల్లలు తమ సమస్యలను పెద్దవారితో పంచుకొని, ఎటువంటి ఆపత్కర పరిస్థితినైనా ధైర్యంగా ఎదుర్కొనే మనోబలాన్ని పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రాండ్ పేరెంట్స్ మరియు పేరెంట్స్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చెఱుకు గడలతో ప్రత్యేక అలంకరణ లో స్వామివారు

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి :మాఘ పౌర్ణమిని పురస్కరించుకొని ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారికి 230 కిలోల చెఱుకు గడలతో అలంకరణ గావించిన అలంకారాల బ్రహ్మ, ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు. ఈ మేరకు వారు మాట్లాడుతూ స్వామివారి నామమే మధురం వారి నామానికి మించిన మధురం ఈ జగత్తునలేదనేది జగమెరిగిన సత్యం అన్నారు. చెఱుకుగడను ఎక్కడ ముట్టినా కూడా తీయదనం వస్తుంది. స్వామివారి నామము అంతకన్నా మధురం ఈ రెండు కలిసి నేటి శనివారం భక్తులకు దర్శనమిచ్చిన ఆనంద్ బాగ్ శ్రీనివాసుడు. మాఘ పౌర్ణిమ, శనివారం రెండు కలిసి రావడంతో దేవాలయానికి ఉదయం ఉండే పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. వీరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాటు చేశామని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏబి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వేంకట రమణ చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారి సేవ బృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ప్రత్యేక అలంకరణలో ఆంజనేయ స్వామి వారు

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలోని ఉపాలయంలో వేంచేసియున్న సంకట విమోచన ఆంజనేయ స్వామివారికి మాఘ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించిన ఆలయ అర్చకులు తులసి వేంకట రమణ చార్యులు. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, అనంతరం ప్రత్యేక అలంకరణ గావించారు. మాఘ పూర్ణిమ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏవి రవీందర్ రెడ్డి తెలిపారు.



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028